www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
శనివారం 22, మార్చి 2025
సంపుటి : 15
సంచిక : 152
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్




రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు.

# ఉగాది నుంచి సన్న బియ్యం

వివరాలు 2లో..



# రేవంత్ సర్కార్ అబద్ధాల పాలన



- ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాట తప్పిన రేవంత్
- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు

2లో



వార్త 2లో

## అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

మండలి వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన

## పది పరీక్షలు షురూ



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.



# అభివృద్ధి... ఆకాంక్షల ఊసే లేదు

**ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్** 2

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు.



## బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

2

వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్
ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

- ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు
- నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సింఎం రేవంత్

2లో





## లండన్‌లో ఎన్నారైలతో చిరు భేటీ

- వారి ఆప్యాయతకు ముగ్దుడైన చిరంజీవి
- తన కుటుంబ సభ్యులతో ఉన్నట్లుగా ఉందని వెల్లడి

2

## రేవంత్ రెడ్డితో హరీష్ రావు భేటి

**అభివృద్ధి పనులపై ప్రస్తావన**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పద్మారావు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో అరగంటకు పైగా ఇద్దరు భేటీ అయ్యారు. ఇక, సమావేశం తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు, పద్మారావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్య కోసం సీఎం దగ్గరకు వెళ్ళాం.. మేము వెళ్లేసరికి సీఎం రూమ్ నిండా మంది ఉన్నారు.. 15 నిమిషాల పాటు రేవంత్ రెడ్డితో ఏమి మాట్లాడలేదు.. ఆ తర్వాత పద్మారావు నియోజకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలి కోరాం.. సీఎం వెంటనే వేం నరేందర్ రెడ్డికి ఓ పేపర్ ఇచ్చి చేయమని చెప్పారు.. పద్మారావు రమ్మన్నాడు అని నేను కూడా వెళ్ళాను అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఇక, డీ లిమిటేషన్ పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన మీటింగ్ ను బహిష్కరించామని హరీష్ రావు తెలిపారు. చెన్నైలో జరిగే మీటింగ్ కాంగ్రెస్ ఆర్గనైజ్ చేయట్లేదు అని వెల్లడించారు.

## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్‌లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో.. నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇక, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని పేర్కొ న్నారు. ఈ సవాళ్లను గుర్తించి కేంద్రం స్మార్ట్ సిటీ-స్, అమృ త్ పథకాల కింద నిధులు ఇవ్వడం ఎంతో ప్రశంసనీయమైందన్నారు.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

## మండలి వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

15 నెలల్లోనే లక్షా 50వేల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. అప్పులపై నాటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదేమిటో అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రూ. లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ.2500 ఇచ్చారని ప్రశ్నించారు. రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారన్నారు. ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారని, తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని నినదించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభిమాత్రం సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం ఖండిస్తున్నామన్నారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదని, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల వల్ల ప్రజల సమస్యలు సభ దృష్టికి వచ్చేవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తూతూ మంత్రంగా సభను నడిపిస్తున్నరని, పనిగంటలు తగ్గించారన్నారు. సభలో చర్చించే అవకాశం లేకున్నా ప్రజా క్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేశామని చెబుతున్నారని, 9 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం 4 లక్షల 17 వేల కోట్లు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేవంత్ రెడ్డి 15 నెలల్లోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేశారని, పదే పదే ప్రజల్లో కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది సభను, ప్రజలను తప్పు పట్టించడమేనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతి అప్పుకు కరెక్ట్ లెక్కలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఈ రోజు ప్రభుత్వం చేసిన అప్పులను ఎండగడుతామన్నారు.

# ఉగాది నుంచి సన్న బియ్యం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భా విస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# అభివృద్ధి... ఆకాంక్షల ఊసే లేదు

## ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

# రేవంత్ సర్కార్ అబద్ధాల పాలన

## ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్

## రైతు రుణమాఫీలోనూ మోసాలు

## అందరికీ అందని రైతు భరోసా సాయం

## శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరింలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

## ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు

## నాబాదర్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

## వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్

## ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు.

# లండన్‌లో ఎన్నారైలతో చిరు భేటీ

## వారి ఆప్యాయతకు ముగ్ధుడైన చిరంజీవి

## తన కుటుంబ సభ్యులతో ఉన్నట్లుగా ఉందని వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన పురస్కారం లభించిన సంగతి తెలిసిందే. ప్రఖ్యాత లండన్ బ్రిడ్జ్ ఇండియా సంస్థ మెగాస్టార్ కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది. అంతే కాకుండా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో అక్కడి ఎంపీలు మినిస్టర్లు, ఇతర ఎన్నారైలు చిరంజీవిని సత్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి లండన్ లో ఉన్న తెలుగు వారితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. 'మీతో మాట్లాడుతుంటే నా కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నట్టే ఉంది. మీరంతా ఎప్పుడో ఒక టైమ్ లో నా సినిమాలను లేదా పాటలను విని స్పందించే ఉంటారు. మీ మాటలు నా దాకా చేరుతూనే ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్లతో కలవాలని ఎప్పుడూ ఎదురు చూస్తుంటాను' అన్నారు. మీరందరూ నా అన్నదమ్ములు, అక్కా తమ్ముళ్ల లాంటి వారు. మీ అందరి ఇంటికి వచ్చి నా చెల్లెమ్మల చేతి వంటలు తినాలని ఉంది. ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియదు. కచ్చితంగా ఆ అవకాశం త్వరలోనే రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను. నాకు భేషజాలాలు లేవు. నేను సినిమాల్లో అనుకున్న స్థాయికి వచ్చాను. నా తమ్ముడు పవన్ కల్యాణ్ రాజకీయాల్లో నా ఆశలను కొనసాగిస్తున్నాడు. అతనికి మనందరి ప్రేమ అవసరం ఉంది. మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం' అంటూ చిరంజీవి చెప్పుకొచ్చారు. గత రెండు రోజులుగా చిరంజీవి యుకెలో పర్యటిస్తుండగా,



తెలుగు వారితో, ఫ్యాన్స్‌తో ముచ్చటిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ఇక ఇదే సమయంలో ప్రధాని మోదీతో మాట్లాడిన విషయాలని కూడా గుర్తు చేసుకున్నారు.. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన రోజు స్టేజిపై పవన్ మోదీని చిరంజీవి దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడించడం మనం చూశాం. అందుకు సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. ఆ రోజు చిరు కళ్లలో సంతోషం మనం ఎన్ని వేల కోట్లు- ఇచ్చిన కొనలేనిది.ఇక అదే సందర్భంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్ , మోదీ కలిసి మాట్లాడుకున్న విజువల్స్ వైరల్ అయ్యాయి. అయితే తాజాగా యూకే ఫ్యాన్స్ మీట్ లో చిరంజీవి ఆ రోజు మోదీ తనతో ఏం మాట్లాడారో వివరించారు. ఆ రోజు మోదీ గారు మాట్లాడిన మాటలు నాకు ఇంకా గుర్తు ఉన్నాను. ఎమ్మెల్యేగా పవన్ గెలిచి నా ఇంటికొచ్చిన వీడియో మోదీ చూశారట.

# తెలంగాణ పరువును ఢిల్లీ బజారులో పెట్టారు

## మీరు..మీ కుటుంబం కలసి రాష్ట్ర పరువు తీసారు

## మండలిలో కవితకు సీతకు ఘాటు సమాధానం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వర్సెస్ మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రాష్ట్రం పరువు తీస్తున్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా స్పందించింది. రాష్ట్ర పరువు తీసింది ఎవరని ఎదురు ప్రశ్నించారు. మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది.. మాకు డిల్లీ వ్యాపారాలు తెలియవు.. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం అని మండిపడింది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర.. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టీ-ఆర్ఎస్.. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు.. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు.. పావలా వడ్డీ ఇవ్వలేదు.. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని మంత్రి సీతక్క ప్రశ్నించింది. మేము పంట కాలువలు మూసివేసినట్లు-గా టీ-ఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది.. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు.. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు అని అడిగారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం.. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం.. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు.. టీ-ఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపింది. మీరు బంఫర్ మెజారిటీ-తో అధికారంలోకి రాలేదు.. మీరు మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు అని తెలిపింది. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాం.. 10 ఏళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారని అడిగింది. ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు.. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టు-గా అక్కసు వేల కక్కుతున్నారు అని మండిపడింది. అయితే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవితను మంత్రి సీతక్క ప్రశ్నించింది. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు.. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు.. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు- చేశారు.. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

# పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారుశుక్రవారం వరంగల్ నగరంలోని ప్లాటినం జూబ్లీ పాఠశాల, ధర్మారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, గీసుగొండ జెడ్పి హెచ్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్వివరాలు అడిగి



తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తదుపరి తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు.పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ వెంట జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ అరుణ,చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

## మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపిన దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతా బాబు మాదిగ

**కోదాడ అక్షిత ప్రతినిధి**



తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం చారిత్రాత్మమనిదక్షిణ తెలంగాణ జిల్లా అధ్యక్షులు చింత బాబు మాదిగ హర్షం వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇతర మంత్రులకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు చింతా బాబు మాదిగ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో రాహుల్ గాంధీ పాత్ర చాలా గొప్పదన్నారు. దళిత జాతిలో దేవుడిలా నిలిచారని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపటం అభినందనీయమని తెలిపారు.వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగలు మాదిగ ఉప కులాలు పోరాటం చేస్తున్నారని ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశాయని పేర్కొన్నారు. కొందరు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటంలో కీలకంగా వ్యవహరించా రని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమం కట్టుబడి ఉందని గౌరవనీయులు నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు వర్గీకరణ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఎస్సీ ఎబిసి వర్గీకరణ అయినందున ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింత బాబు మాదిగ పూల బుక్కేతో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రంగారెడ్డి జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడుగా రాజ్ భూపాల్ గౌడ్ ఎన్నిక

## రాజ్ భూపాల్ గౌడ్ ను ఘనంగా శాలువాతో సన్మానించిన గోదల శేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

రంగా రెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా రాజ్ భూపాల్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా శుక్రవారం రోజు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించిన భారతీయ జనతా పార్టీ వీర పట్నం మండల అధ్యక్షుడు గోదల శేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ధ %శీ%డే శ్రీశైలము, దొండ రమణ రెడ్డి , బుగ్గ రెడ్డి , స్వామి గౌడ్, నర్సింహా,బాల శివుడు, బాబులు,కృష్ణ, రాజు, విజయ్, సురేష్, శేఖర్,దాసరి రవి, యాదయ్య, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ హక్కుల కోసం సమరభేరి..పోస్టర్ ఆవిష్కరణ...





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

ముదిరాజ్ లకు రావాల్సిన హక్కులు, పదవుల కోసం, రాజ్యాంగం పరంగా జరిగే హక్కుల కోసం ఈ నెల 23 నాడు గచ్చిబౌలి లో నిర్వహించతలపెట్టిన సమరబేరి పోస్టర్ ను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, ముదిరాజ్ చైతన్య వేదిక సభ్యులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ లో గల రాయదుర్గం లో ముదిరాజ్ కులసంఘం పెద్దల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి తగిన రాజకీయ, ఆర్థిక హక్కులు దక్కాల్సిన అవసరం ఎంతో ఉందని, ముదిరాజ్‌లకు రాజ్యంగా పరంగా రావలసిన వాటా ఇప్పటికీ సాధించబడలేదని ముదిరాజ్ నాయకులు అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం, ముదిరాజ్ కులాన్ని బీసీ-డి నుంచి బీసీ-ఏలోకి మార్చాలి, అలాగే ముదిరాజ్ కార్పొరేషన్‌కు రూ.2,000 కోట్లు కేటాయించి నిరుద్యోగ యువత, మహిళలకు ఆర్థిక సహాయం అందించాలి అనే మా ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు కోసం కృషి చేయాలనీ డిమాండ్ చేశారు. ముదిరాజ్ వర్గానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని శనివారం గచ్చిబౌలి జంక్షన్, ఎస్ వి కె మెయిన్ హాల్ జరిగే సమావేశానికి అందరూ ఈ కార్యక్రమానికి ముదిరాజ్ కులస్తుల%శీ%దరు హాజరై, మన హక్కుల కోసం సంఘీభావం తెలియజేయాలని కోరారు.

**మియాపూర్ లో......**

ఈ నెల 23 నాడు గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ముదిరాజ్ ల హక్కుల సమరభేరి పోస్టర్ ను మియాపూర్ లో ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ నాయకులతో కల్సి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్, గుండె గణేష్ ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్, రవి ముదిరాజ్, జనార్దన్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, ప్రభు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవుల మనుగడకు అడవులే ఆధారం




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ, స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలం లోని పాఖాల్ చెరువు అడవి ప్రాంతంలోని బయోడైవర్సిటీ పార్క్ పరిసరాలలో వనదర్శిని కార్యక్రమంలో భాగంగా అడవిశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రీనా, మాట్లాడుతూ పారిశ్రామికీకరణ,పట్టణీకరణలతో అడవులు అంతరించిపోతున్నాయని దానివల్ల కాలుష్యం ఆందోళనకరంగా పెరిగి ఆక్సిజన్ లేక పట్టణాలలో మనుషులంతా ఉక్కిరి బిక్కిరై వాహనాలు కూడా తిరుగలేని స్థితి వచ్చిందని అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎంత పకడ్బందీగా అడవుల నరికివేతను కాల్చివేతను ఆపినా మనకు సరిపోయే 33% అడవులు లేక కేవలం 24 శాతం మాత్రమేమిగిలాయని అన్నారు. ఢిల్లీ లాంటి పట్టణాలలో ఇప్పటికే సరి సంఖ్య బేసి సంఖ్య విధానంతో వాహనాలకు తిరగడానికి పరిమితి విధించినారు. ఇంకా రాబోయే రోజుల్లో ఆందోళనకరంగా పెట్రోలు డీజిల్ లాగా ఆక్సిజన్ బంకుల్లో మనం ఆక్సిజన్ కొనే రోజులు రాకుండా జాగ్రత్త పడాలని కోరినారు.కార్యక్రమం లో సుదర్శన్ గౌడ్, ఎర్రబోయిన రాజశేఖర్, బెజ్జంకి ప్రభాకర్, నాగేల్లి సారంగం కార్యక్రమంలో, వెంకటేష్, విజయ్,శివ, వెంకట్రామ నరసయ్య సైనిక్ స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్



**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**

ముదిరాజ్ కులస్తులు అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతారనే ప్రచారంలో భాగంగా అసెంబ్లీ కీ బయలు దేరుతారన్న సమాచారం తో మియాపూర్ డివిజన్ కు చెందిన ముదిరాజ్ నాయకులను మియాపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరిలించిన అనంతరం సొంత పూచికోత్తు పై వదిలేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్, రవి ముదిరాజ్, పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే , కార్పొరేటర్ లు..

## మౌలిక వసతులు కల్పన అభివృద్ధికి సూచిక : పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాకు, అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, కావూరి హిల్స్ లలో నూతన సీసీ రోడ్ల పనులకు ఈ రోజు స్థానిక నాయకులతో కలసి గౌరవ పిఏసీ చైర్మన్, శాసన సభ్యులు అరేకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కలసి శంకుస్థాపన చేయుట జరిగింది. శ్రీరామ్ నగర్ ఏ బ్లాకు లో 39 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో, అంజయ్య నగర్ కాలనీలో 46 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో, సిద్దిక్ నగర్ కాలనీలో 38 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో, కావూరి హిల్స్ కాలనీలో 42 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో నూతన రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయుట జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. మౌలిక వసతులు అనేవి కాలనీలు, బస్తీల అభివృద్ధికి సూచికను తెలియజేస్తాయని అన్నారు, ప్రజలకు నిత్యం అవసరం అయినా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, కరెంటు వంటి కనీస నిత్యావసర మౌలిక వసతులు ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు హమీద్ పటేల్ , రాగం నాగేందర్ యాదవ్ ,సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ, షేక్ చాంద్ పాషా, నరసింహ సాగర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఊట్ల దశరథ్, రాజు యాదవ్, కే. శివ కుమార్, వెంకట్ రెడ్డి, జే.బలరాం యాదవ్, కరీం లాలా, తిరుపతి యాదవ్, కుమ్మరి సిల్వర్ శ్రీనివాస్, డా.



మల్లేష్, ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, మంగళరాపు తిరుపతి, రజనీకాంత్, రవి శంకర్ నాయక్, బసవ రాజు, నందు, బుడుగు తిరుపతి రెడ్డి, లక్ష్మి బాయ్, సాగర్ చౌదరి, వెంకటేష్, కుమార్, చారీ, విజయ్, వినోద్ యాదవ్, కృపాకర్, సాయిబాబా, వసీం తదితరులు పాల్గొన్నారు.

# పీసీ తండా నుండి ముచ్చర్ల గుట్ట తండా రోడ్డు పరిస్థితి ఇది

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

మంచాల మండలం పరిధిలో ఉన్న పటేల్ చెరువు తండా అనుబంధ గ్రామం ముచ్చర్లకుంట తండా రోడ్డు కొన్ని నెలల క్రితం వేయడం జరిగింది. నాణ్యతలేని రోడ్డు వేశారని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వేసిన కొన్ని రోజులకే పెచ్చులు పెచ్చులుగా పైకి లేచి వస్తుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కాంట్రాక్టర్ల మీద చర్య తీసుకోవాల్సిందిగా ఉదావత్ మాత్రు నాయక్, పాశ్రాఫ్, జాటోత్ నరేష్, ఉదవత్ మోతియ్య డిమాండ్ చేశారు.దీనిని ఏఈ దృష్టికి,ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతామన్నారు.



# మొదటిరోజు ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్ష

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండలంలో శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మండలంలోని 2పరీక్ష కేంద్రాల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయన్నారు. మొత్తం 411 మంది విద్యార్థులకు గాను 409 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. బేగంపేట్ పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షకు గైరాజర్ అయ్యారు, రాయపోల్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం లోని ఒక విద్యార్థి గైరాజర్ అయ్యారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రభుదాస్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు పై అవగాహన సదస్సు

## - జిల్లా వ్యవసాయ అధికారి రాధిక



**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండల కేంద్రంలో రైతు వేదికలో అధిక సాంద్రత పత్తి సాగు పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి - రాధిక ఆ హాజరై మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం మరియు మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు మరియు రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా . నల్కర్ ,కీటక శాస్త్ర నిపుణులు అయిన డా . రవి , అగ్రానమీ శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి రైతులకు అధిక సాంద్రత ప్రత్తి సాగు పై అవగాహన కల్పించారు. ఈ ఈకార్యక్రమం లో గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రజిత , కవిత, ప్రవీణ, కె వి కె యంగ్ ప్రొఫెషినల్స్,రాశి విత్తన బృందం మరియు రైతులు పాల్గొన్నారు . గ్రామంలో రైతులు పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# అణచివేతలో మోడీ-ట్రంప్ ఇద్దరూ ఇద్దరే

## సంపాదకీయం...

**ఇప్పటి వరకైతే భారత్, అమెరికా రెండూ పెద్ద ప్రజాస్వామిక దేశాలే. ఎవరూ కాదనటం లేదు. కానీ ఆచరణ చూస్తే నిరంకుశత్వానికి దారితీస్తున్నట్లుగా వ్యవహరించటం ఆందోళన కలిగిస్తోంది. వ్యవస్థలను దిగజారుస్తున్నారు, కొత్త అర్థాలు చెబుతున్నారు, పాలకులను విమర్శించటాన్ని దేశ ద్రోహంగా చిత్రిస్తూ బ్రిటీష్ వలస పాలకులను గుర్తుకు తెస్తున్నారు. మన గతం గురించి మరచిపోయిన వారికి దాన్ని గుర్తు చేయటం కూడా ఒకందుకు మంచిదేనేమో? ఏదీ ఊరికే రాదు అన్నట్లుగా మన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఊరికే రాలేదని కొందరైనా తెలుసుకుంటారు. రెండు చోట్లా చట్టాలు, నిబంధనలకు వక్రభాష్యాలు చెప్పి భావ ప్రకటన, నిరసన తెలిపే హక్కును హరించే ఉదంతాల గురించి చెప్పుకోవటం దేశ వ్యతిరేకతగా పరిగణించినా ఆశ్చర్యం లేదు. రోజులిలా ఉన్నాయి.**



ఏం జరిగినా ఎదుర్కోక తప్పదు. గత ఏడాది ఏప్రిల్ నెలలో ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) అభివృద్ధి, అధ్యయనాల విభాగంలో పిహెచ్‌డి చేస్తున్న రామదాస్ ప్రిని శివానందన్ అనే పరిశోధకుడిని సంస్థ సస్పెండ్ చేసింది. ఎందుకటా! న్యూఢిల్లీలో విద్యార్థులు 'భారత్‌ను రక్షించండి–బిజెపిని తిరస్కరించండి' అనే నినాదంతో పార్లమెంట్ వద్దకు ప్రదర్శన నిర్వహించారని, దానిలో భాగస్వామి కావటం జాతి వ్యతిరేకత కిందకు వస్తుందని కారణం చెప్పింది. కేరళలో దళిత సామాజిక తరగతికి చెందిన ఈ యువకుడు ముంబైలో చదువుతూ మహారాష్ట్ర ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా పని చేశాడు. టిస్ చెప్పిన సాకులు లేదా కారణాలను చూస్తే ఎవరూ కూడా ప్రభుత్వాల విధానాల మీద నిరసనలు, అసమ్మతి తెలపటానికి వీల్లేదు. ఎందుకంటే ఏదో ఒక ప్రభుత్వ పథకం కింద ఆర్థికంగానో, సేవా పరంగానో ప్రతివారూ లబ్ధిదారులే. అలాంటపుడు ఎవరూ ఏ ప్రభుత్వాన్నీ విమర్శించకూడదు, భజన మాత్రమే చేయాలి! కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానాన్ని ఢిల్లీలో జరిగిన ప్రదర్శనలో విమర్శించారు. దాన్లో పాల్గొన్నందున శివానందన్ జాతి వ్యతిరేకి అనటమే కాదు అతని మీద చర్యలు తీసుకొనేందుకు దర్యాప్తు సంస్థలు ముందుకు రావాలని కూడా టిస్ కోరింది. న్యాయ వ్యవస్థ ఇంకా ఉనికిలో ఉంది గనుక తన సస్పెన్షన్ చెల్లదని ప్రకటించాలని కోరుతూ అతను బోంబే హైకోర్టుకు వెళ్లాడు. ఎం.ఎం సత్తాయి, ఎ.ఎస్ చందూర్కర్ డివిజన్ బెంచ్ అతని పిటీషన్‌ను కొట్టివేస్తూ టిస్‌కు అనుకూలంగా తీర్పు చెప్పింది. ఈ తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయనున్నట్లు శివానందన్ చెప్పాడు. ఇది వ్యక్తిగత సమస్య కాదని మొత్తం విద్యార్థి సమాజం మీద ప్రభావితం చూపనుందని అన్నాడు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఫెలోషిప్ పొందుతున్న కారణంగా రాజకీయ పరమైన కార్యకలాపాల్లో పాల్గొంటే చర్యలు తప్పవని, సంస్థలో ఉన్నపుడు రాజకీయ అభిప్రాయాలకు దూరంగా ఉండాలని కోర్టు పేర్కొన్నది. ఒక టెలికాం ఉద్యోగి యువకుడిగా ఉన్నపుడు ఒక యువజన సంఘ సమావేశంలో పాల్గొన్నందున ఉద్యోగం నుంచి తొలగించితే ఆ కేసు సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. అతను పాల్గొన్నది నిషేధిత సంస్థ కాదు, యువకులు యువజన సంఘాల సమావేశాల్లో గాక మరిదేనిలో పాలుపంచుకోవాలని ప్రశ్నిస్తూ ఉద్యోగం నుంచి తొలగించటాన్ని తప్పు పడుతూ జస్టిస్ ఓ చిన్నపరెడ్డి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. తరువాత ఉద్యోగిగా ఆ యువకుడు ఉద్యోగ విరమణ చేసేవరకు టెలికాం ఉద్యోగుల యూనియన్లో కూడా చురుకుగా పని చేశారు. కోర్టు పేర్కొన్న అంశాలు సరైనవి కాదని, ఒక విద్యార్థి అర్హత పరీక్షలో పాసైనపుడు ఫెలోషిప్ ఒక హక్కు తప్ప దయాధర్మం కాదని, పరిశోధక విద్యార్థికి ఫెలోషిప్ ఇవ్వటం తనంతట తాను బతకటానికి అవసరమైన ఉద్యోగ సంపాదన కోసం కాదని, జాతి నిర్మాణ క్రమంలో తోడ్పడేందుకు ఇచ్చే మొత్తమని శివానందన్ చెప్పాడు. ఏ విద్యా సంస్థ అయినా జారీచేసే సర్క్యులర్ కంటే రాజ్యాంగం ఎంతో ముఖ్యమైనదని తాను భావిస్తున్నానని, రాజ్యాంగ హక్కును వినియోగించు కున్నందుకు తనను శిక్షించారని అన్నాడు. టిస్ లేదా ఏ విశ్వవిద్యాలయం జారీ చేసే నిబంధనలు, సర్క్యులర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజ్యాంగాన్ని ఉల్లంఘించకూడదని, విద్యా సంస్థలు నిష్పాక్షికంగా ఉండాలని, ఒక తరహా రాజకీయాలకు ఒక విశ్వవిద్యాలయం తనను తాను ఎలా అనుబంధించు కుంటుందని ప్రశ్నించాడు. 'భారత్‌ను రక్షించండి, బిజెపిని తిరస్కరించండి' అనే నినాదంతో పార్లమెంట్‌కు ప్రదర్శనలో పాల్గొంటే%ా%తాను పట్టుకున్న ప్లకార్డు మీద టిస్ పేరు ఉన్నట్లు అధికారులు ఆరోపించారని చెప్పాడు. ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరమ్ (పిఎస్ఎఫ్) ప్రధాన కార్యదర్శిగా ప్రదర్శనలో పాల్గొన్నాను తప్ప టిస్ ప్రతినిధిగా కాదని అన్నాడు. తనను సస్పెండ్ చేసిన టిస్ కమిటీ, హైకోర్టు ముందు కూడా ఇదే చెప్పానన్నాడు. శివానందన్ 2015లో టిస్ పోస్టు గ్రాడ్యుయేట్‌గా చేరి తరువాత అక్కడే ఎంఫిల్ పూర్తి చేసి పరిశోధక విద్యార్థిగా నమోదయ్యాడు. టిస్ గతంలో ఒక ప్రజాస్వామిక సంస్థగా కనీసం నటించేదని ఇటీవలి సంవత్సరాలలో విద్యార్థులు చేపట్టే ఎలాంటి కార్యక్రమాలకు అనుమతించటం లేదని చెప్పాడు. అయోధ్యలో రామాలయ ప్రారంభాన్ని ఒక జాతీయ కార్యక్రమంగా చేపట్టినపుడు జాతీయ అవార్డు పొందిన ఆనంద పట్వర్ధన్ డాక్యుమెంటరీ 'రామ్ కె నామ్ (రాముడి పేరుతో)'ను అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రదర్శించారని తాను ఆ సమయంలో ప్రమాదంలో గాయపడి ప్రదర్శనకు రాలేకపోయానని, అయితే బాబ్రీ మసీదు విధ్వంసం సందర్భంగా జరిగిన దుర్మార్గమైన వాస్తవాలను తెలుసుకొనేందుకు అందరూ చూడాలని కోరుతూ తన అభిప్రాయాలను సామాజిక మాధ్యమంలో వెల్లడించగా దాన్ని కూడా దేశ వ్యతిరేక చర్యగా టిస్ తన మీదకు మళ్లించిందని పేర్కొన్నాడు. కేంద్రం నుంచి 50 శాతం పైగా నిధులు పొందుతున్న సంస్థలన్నింటిని కేంద్రం తన ఆధీనంలోకి తెచ్చుకున్న తరువాత టిస్‌లో అనేక పెను మార్పులు చోటు చేసుకున్నాయి. ఎక్కడ పది మంది విద్యార్థులు కూర్చుంటే, చివరకు తమ గ్రూపు ప్రాజెక్టుల గురించి చర్చించేందుకు ఒక చోట చేరినా సంస్థను అస్థిరపరిచేందుకు చూస్తున్నారంటూ చెదరగొట్టటం జరుగుతోందన్నాడు. శివానందన్‌ను హెచ్చరిస్తూ అనేక సార్లు తప్పుడు నోటీసులు జారీ చేసింది. భగత్ సింగ్ స్మారక ఉపన్యాసం చేసేందుకు పిలిచిన అతిథులను 'వివాదాస్పద ప్రసంగీకులు' అనే సాకుతో వారి పేర్లు లేకుండా ఇచ్చిన నోటీసు అలాంటి వాటిలో ఒకటి. సదరు వివాదాస్పద అతిథులు ఎవరంటే మెగసెసే అవార్డు గ్రహీత బెజవాడ విల్సన్, ప్రముఖ జర్నలిస్టు పి.శాయినాథ్, జెఎన్‌యు మాజీ ప్రొఫెసర్, ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ మాజీ సంపాదకుడు గోపాల్ గురు. గతేడాది టిస్ విద్యార్థి సంఘ ఎన్నికలను రద్దు చేసింది. ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరమ్‌ను నిషేధించింది. విద్యార్థులు ఆందోళన చేయటంతో వెనక్కు తీసుకుంది. ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటే టిస్‌కు ఎలాంటి అభ్యంతరం ఉండదు, కేంద్ర ప్రభుత్వ ఫెలోషిప్ తీసుకొనే వారు బిజెపి రాజకీయాలను విమర్శించకూడదంటే నేను అంగీకరించను, దేశంలో ఉండాలంటే ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బిజెపి సభ్యత్వం తీసుకోవటానికి లేదా సానుభూతిపరునిగా ఉండటానికి నన్ను ఒత్తిడి చేయలేరని శివానందన్ చెప్పాడు. మహమ్మద్ ఖలీల్ అమెరికా పౌరసత్వం కలిగిన సిరియా దేశస్థుడు. అతని మీద చట్ట ఉల్లంఘనకు పాల్పడిన కేసులేవీ లేవు. అతన్ని బలవంతంగా సిరియా పంపేందుకు ట్రంప్ యంత్రాంగం చూస్తోంది.

## పరీక్ష లు బాగా రాయండి...!

**అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు**

**ఉండాలి ఎలాంటి ఇబ్బంది రావద్దు...!!**

**లింగాల ఘనపురం, నెల్లుట్ల లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలని పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్...!!!**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం రోజు నుండి పదవ తరగతి పరీక్ష లు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం ముందుగా లింగాల ఘనపూరంలోని మాడల్ స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ కేంద్రం లో ఎన్ని గదులు ఉన్నాయి.. ఎంత మంది ఈరోజు పరీక్ష కి హాజరయ్యారు... అని చీఫ్ సూపరింటెండెంట్ శ్రీహరి ని అడగగా.... ఈ కేంద్రం లో 9 గదులను పరీక్ష కు కేటాయించగా.. 214 మంది విద్యార్థులకి గాను... అందరూ తెలుగు పరీక్ష కు హాజరయ్యారని తెలిపారు. అన్ని గదులను కలెక్టర్ కలియ తిరిగి..... ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణం గా పరిశీలించారు. అనంతరం నెల్లుట్ల జడ్పీ ఉన్నత పాఠశాల ను సందర్శించి... పరీక్ష ల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ చలపతి రెడ్డి కి పలు సూచనలు ఇచ్చి... సజావుగా అన్ని పరీక్ష లు అయ్యేలా మానటరింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ రమేష్, మండల తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లా పేరు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణము చేయాలి

**తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ వేదిక నాయకుల విజ్ఞప్తి...**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా పేరు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణము చేయాలని తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ వేదిక నాయకులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, పంజాల జైహింద్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. వేదిక సమన్వయర్త కన్న పరశురాములు గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రములో గల గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆద్వర్యంలో శుక్రవారము రోజున కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన దీక్ష శిబిరంలో వారు పాల్గొని ప్రసంగించారు. అలాగే ఇతర బహుజన కులాలకు చెందిన నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. దీక్ష ప్రారంభించే ముందు చౌరస్తాలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు. హైదారాబాద్ తో పాటు నిర్మల్ , ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, సిద్దిపేట, యాదాద్రి, వరంగల్, హన్మకొండ, సూర్యాపేట, నల్లగొండ, రంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన గౌడ సంఘాల నాయకులు, బహుజన నాయకులు చీపురు మల్లేశ్ యాదవ్, చల్లా సుదీర్ రెడ్డి, అంకెనపల్లి వేంకటేశ్వర్లు, సానాడి రాజు, గిద్ద రామ్నార్సయ్య, గొలుసుల దుర్గాచలం తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. 120 మంది నాయకులు దీక్షలో పాల్గొన్నారు. కాగా సుమారు రెండు వేలకు పైగా గౌడ కులస్తులు, గీత కార్మికులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర గురించి పోరాట పటిమ గురించి అనేక మంది ప్రసంగించారు, కళాకారులు తమ పాటల ద్వారా అలరించారు. శిబిరంలో పాల్గొని ప్రసంగించిన వారిలో జిల్లా నాయకులు బైరాగోని యాదగిరి, నామాల శ్రీనివాసు, దూడల సిద్దయ్య, మెరుగు బాలరాజు, మార్క ఉపేందర్, తీగల సిద్దులు, అంబాల రఘునాథ్ గౌడ్ అంబాల ఆంజనేయులు గౌడ్, మనోజ్ కుమార్ గౌడ్ మారగోని సిద్ధయ్య గౌడ్, శ్రీనివాసు, తాల్లపల్లి శివరాం గౌడ్, బాల్దే వెంకట మల్లు, బూడిద గోపి, మేకపోతుల ఆంజనేయులు గౌడ్, పొరుగు జిల్లాల నాయకులు పల్సాం సోమన్న, జెక్కె వీరాస్వామి, ఉడుతల బాలకృష్ణ, మార సోమరాజు, పాల్సం వెంకన్న,గుండాల మల్లేశ్ గౌడ్, బబ్బురి భిక్షపతి, బత్తిని వారి పులి శివకుమార్ పంజాల నర్సయ్య, పొన్నాల నారాయణ, బుర్ర పరశురాములు, అయిలోని సుధాకర్, పొడిశాల వెంకన్న, తండ రమేష్, పాంజాల శ్రవణ్, బొనగాని యాదగిరి, రామ్మోహన్ గౌడ్, సుదగాని హరిశంకర్, ఉస్మానియా సాంబశివుడు, వంగ రేణుక, లతా గౌడ్, సతీశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### సమీక్ష సమావేశంలో ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పాల్గొని, యువ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో యువత కీలకపాత్ర పోషించారని, సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని, పార్టీలో కష్టపడే వారికి సరైన గుర్తింపు ఉంటుందని, అందరూ కలిసికట్టుగా పనిచేసి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి నేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకురావాలని అన్నారు.వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వం విష ప్రచారాలు చేస్తున్న వారి విమర్శలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల వద్ద చేరాలని ,రానున్న స్థానిక ఎన్నికలలో, యువతకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, మరికొద్ది రోజులలో అమలు చేయబోతున్న రాజీవ్ యువ శక్తి, పథకం అందుకు ప్రత్యేక నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటీ రవీందర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్,మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, పట్టణ యువత అధ్యక్షులు పీరని ప్రవీణ్ , మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# ఘనంగా జరగనున్న ఐపీఎల్ ప్రారంభోత్సవం

## ఉప్పల్ స్టేడియం మ్యాచ్ కోసం భారీ బందోబస్త్

### పలు వస్తువులపై నిషేధం విధింపు

అక్షిత ప్రతినిధి

ఐపీఎల్ 2025కు వేళైంది. మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య పోరు జరగగా.. రెండో రోజు ఉప్పల్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాజయల్స్ మధ్య జరగనుంది. దీంతో హైదరాబాద్ రాచకొండ పోలీసులు.. ఉప్పల్ స్టేడియం మ్యాచ్ కోసం భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.మొత్తంగా 2700 మంది పోలీస్ సిబ్బందిని మొహరించబోతున్నట్లు తెలిపారు. అలానే ఉప్పల్ స్టేడియంలో 450 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. స్టేడియంలోనే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఏసీపీ సారథ్యంలో భద్రతను పర్యవేక్షించనున్నారు. అలానే స్టేడియం ఎంట్రన్స్ దగ్గర స్నిపర్ డాగ్స్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేయనున్నారు. మహిళల కోసం మహిళా భద్రతా విభాగం బృందాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.క్రికెట్ అభిమానుల కోసం ఐదు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. స్టేడియంలోకి వాటర్ బాటిల్స్ తో పాటు అగ్గిపెట్టెలు, ల్యాప్‌టాప్ సహా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను నిషేధించారు. అలానే ఐపీఎల్ మ్యాచ్ ఉన్న సమయంలో నగరంలో అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు నడవనున్నాయి.



## సందడి చేయనున్న బాలీవుడ్ స్టార్లు, సింగర్స్!

### శ్రేయా ఘోషల్, దిశా పటానీ పాల్గొనే చాన్స్

అక్షిత ప్రతినిధి

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్?లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్?కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్?కు ముందు ఐపీఎల్ ప్రారంభోత్సవాన్ని బీసీసీఐ గ్రాండ్?గా నిర్వహించనుంది. ఈ ఓపెనింగ్ సెర్మనీలో పలువురు బాలీవుడ్ స్టార్స్ సందడి చేయనున్నారు. అలాగే సింగర్స్ తమ గాత్రంతో ఫ్యాన్స్?ను అలరించనున్నారు.ప్రముఖ రాపర్ కరణ్ ఆజ్లా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారని బుధవారమే ( మార్చి 19న) తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఐపీఎల్ పోస్ట్ చేసింది. ఈ క్రమంలో పోస్టర్?ను సైతం షేర్ చేసింది. "గొప్ప వైబ్ చెక్ కోసం సిద్ధంగా ఉండండి" అని పోస్ట్?కు క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్, బాలీవుడ్ నటి దిశా పటానీ కూడా ఐపీఎల్?లో సందడి చేయనున్నారు. ఈ మేరకు ఇటీవలే ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్?లో పోస్ట్ చేసింది. శ్రేయా ఘోషల్ ట్యూన్?లను ఆస్వాదించడానికి సిద్ధమవ్వండని పేర్కొంది. "టాటా ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభోత్సవంలో శ్రేయా ఘోషల్ వేదికపైకి వచ్చినప్పుడు, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సింఫొనీ కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి!" అని పోస్ట్?లో రాసుకొచ్చింది.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారు. ఈ విషయాన్ని ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'ఐపీఎల్ 18వ ఎడిషన్ ను గత సీజన్ కంటే గ్రాండ్?గా జరుపుకోవాలి. వేదికను ఊపేయడానికి దిశా పటానీ కంటే మంచి వ్యక్తి ఎవరు? టాటా ఐపీఎల్ 18 ప్రారంభోత్సవ వేడుకను మిస్ అవ్వకండి.' అని రాసుకొచ్చింది.







# హైదరాబాద్‌లో భారత్ బయోటెక్

## కణ, జన్యు చికిత్స కేంద్రం జీనోమ్ వ్యాలీలో రూ.650 కోట్లతో ఏర్పాటు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ ఆధారిత ఔషధ రంగ దిగ్గజం భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.. ఇక్కడి జీనోమ్ వ్యాలీలో దాదాపు రూ.650 కోట్లతో ఓ కణ, జన్యు చికిత్స (సీజీటీ) కేంద్రాన్ని ప్రారంభించింది. ఇది వైరల్ వెక్టర్ ప్రొడక్షన్ ఫెసిలిటీ కూడా అని గురువారం సంస్థ ప్రకటించింది. అలాగే దేశంలోనే ఇది తొలి వర్టికల్లీ ఇంటిగ్రేటెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావడం గమనార్హం. 'సైంటిఫిక్ సవాళ్లను ఎదుర్కోవడంలో మా ఈ సెల్, జీన్ థెరపీ ఫెసిలిటీ ఓ నూతన శకానికి నాంది పలికింది' అని ఈ సందర్భంగా కంపెనీ ఓ ప్రకటనలో తెలియజేసింది. ప్రధానంగా క్యాన్సర్ వంటి జెనెటిక్ వ్యాధుల చికిత్సలో ఇక మంచి ఫలితాలు రాగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చింది. ప్రస్తుతం జన్యు, కణ చికిత్సలు పెరిగిపోయాయని భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా తెలిపారు. తమకున్న అనుభవంతో వైద్య విధానాన్ని మరింత మెరుగుపరుస్తామన్న ఆయన వైరల్ వ్యాక్సిన్ల తయారీలో తమ ప్రతిష్ఠ ఈ సీజీటీతో మరింత పెరగగలదన్న విశ్వాసాన్ని కనబర్చారు. ఆంకాలజీ, అరుదైన వ్యాధుల చికిత్సలపై తాము దృష్టి పెట్టామని, అందులో భాగంగా తెచ్చినదే ఈ సీజీటీ అని భారత్ బయోటెక్ చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాచెస్ ఎల్లా అన్నారు. కాగా, ఈ కేంద్రం 50 వేల చదరపు అడుగుల్లో విస్తరించి ఉన్నది.




www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## అంతా బాగుంది కానీ.. అదొక్కటే సమస్య..

### భారత్‌తో సత్సంబంధాలపై ట్రంప్ అధిక టారిఫ్‌లొక్కటే సమస్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

న్యూయార్క్/వాషింగ్టన్, అక్షిత ప్రతినిధి :

'భారత్‌తో అమెరికాకు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ ఆ దేశంతో నాకున్నది ఒక్కటే సమస్య. అది ప్రపంచంలో అత్యధికంగా టారిఫ్‌లు విధిస్తున్న దేశాల్లో ఒకటి అవడమే' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. వచ్చే నెల ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలుంటాయని ట్రంప్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా వస్తూత్పత్తులపై ఎంత సుంకాలు వేస్తున్నారో.. అంతే సుంకాలు ఆయా దేశాల వస్తూత్పత్తులపై వేస్తామంటున్నారు ట్రంప్. ఈ నేపథ్యంలో స్థానిక బ్రిట్‌బర్ట్ న్యూస్‌కు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో భారత్‌తో అమెరికాకున్న సంబంధాలపై ట్రంప్ మాట్లాడారు. ఈ క్రమంలోనే గత నెల ప్రధాని నరేంద్ర మోదీతో వైట్‌హౌజ్‌లో జరిగిన సమావేశం గురించి అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. ఇక ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడర్ (ఐఎంఈసీ)పై మాట్లాడుతూ.. 'అదో అద్భుతమైన దేశాల కూటమి. వాణిజ్యంలో మనకు హాని కలిగిస్తున్న దేశాలకు ధీటైన జవాబివ్వాలని అవి కలిసి పనిచేస్తున్నాయి. మాకూ వాణిజ్యంలో శక్తివంతమైన భాగస్వామ్య దేశాలున్నాయి' అన్నారు. కానీ ఇకపై అమెరికాకు ఏ భాగస్వాములూ చెడు చేయనివ్వమన్నారు. ఇందులోభాగంగానే భారత్, ఐరోపా దేశాలు అమెరికా నుంచి తమ దేశాల్లోకి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై అధికంగా టారిఫ్‌లు వేస్తున్నాయని దుయ్యబట్టారు.

## ఆస్తి పన్ను చెల్లించాలి



**మిర్యాలగూడ మార్చి 21 అక్షిత ప్రతినిధి :**

ప్రజలు ఆస్తి పన్ను చెల్లించకుంటే మిర్యాలగూడ మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వ 15వ ఫైనాన్స్ కమిషన్ నుండి నిధులు సుమారు 10నుండి 15 కోట్ల రూపాయలు రాకుండా పోతాయని అభివృద్ధి కుంటు పడుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.అమిత్ నారాయణ్ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ%శీ% ఛాంబర్ లో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం మిర్యాలగూడ మున్సిపాటికి సుమారు 9 కోట్లరూపాయలు ఆస్తి పన్ను వసూలు చేస్తే 15వ ఫైనాన్స్ కమిషన్ నుండి నిధులు వచ్చాయని ఆయన అన్నారు. ఈ ఏడాదిఇప్పటివరకు 7 కోట్ల రూపాయలు వసూలు చేశారని కనీసం మరో 3కోట్ల రూపాయలు వసూలు చేస్తే నిధులు రూ. 10 కోట్ల నుండి 15 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆస్తి పన్ను చెల్లించకుంటే నిధులు రాకుండా పోతాయని పట్టణ అభివృద్ధి ఆగిపోతుందని ఆయన అన్నారు. పన్నులు చెల్లించని వారు నీటి సరఫరా, పారిశుద్ధ్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని అడిగే నైతిక హక్కు కోల్పోతారని %ఞుఎ%ఆయన అన్నారు. పనులు ప్రజలు అర్థం చేసుకుని పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు ఉన్నారు.

## 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయవద్దు

### చేర్యాల సర్కిల్ సిఐ ఎల్. శ్రీను



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

(చైల్డ్ లేబర్ అవేర్నెస్) 18 సంవత్సరాలు నిండని పిల్లలతో పనులను మరియు బాల్యవివాహాలు చేయవద్దని చేర్యాల సిఐ శ్రీను అన్నారు. శుక్రవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సిద్ధిపేట మానవ అభివృద్ధి విభాగం స్త్రీ నిధి మండల సమైక్య ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆధారిత అక్రమ రవాణా తదితర అంశాలపై విసిఏ మరియు వీసీలకు శ్రీనిధి యం ఎస్ కార్యాలయం చేర్యాలలో (సెర్ప్ ఆఫీస్ చేర్యాల) ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేర్యాల సీఐ హాజరై మాట్లాడుతూ హ్యూమన్ ట్రాఫికింగ్, సోషల్ మీడియా ఆన్లైన్ బెట్టింగ్, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాల గురించి తెలియపరచి, పిల్లల యొక్క బాధ్యత ముఖ్యంగా తల్లిదండ్రులపై ఉంటుందని తల్లిదండ్రులు పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలని సూచించారు, మరియు సోషల్ మీడియా, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రవర్తనను తల్లిదండ్రులు ప్రతిరోజు గమనిస్తూ ఈ తరం యువకులపై సోషల్ మీడియా ప్రభావం బాగా ఉందని అందులో మంచిని స్వీకరించే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని మీ పిల్లలతో పనులు, పెళ్లిళ్లు చేయవద్దని తల్లిదండ్రులకు సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల ఏపిఎం వి. ప్రకాష్, సుజాత, యం ఎస్ ప్రెసిడెంట్, సిసిఎస్/ యం ఎస్ సిబ్బంది, విఓ ప్రెసిడెంట్, మరియు విసిఏఎస్ లు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ - ఇ - ఇఫ్తార్ విందు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొండూరు గ్రామంలో రంజాన్ పండుగ ఉపవాస దిక్ష లు సందర్భంగా స్థానిక ముస్లింలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ – ఇ – ఇఫ్తార్ విందును ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, పిఏసిఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య,స్థానిక నాయకులు దేశబోయిన ఉపేందర్, కొమ్ము రాజు, నేరెళ్ల మహేష్, షేరజ్ పాషా, ఎండీ ఇబ్రహీం, పూస కుమార్, నేరెళ్ల రాములు, కొమ్ము కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నాళ్లు ఎదురుచూపులు

నాంపల్లిలో డిగ్రీ కళాశాల - ఏర్పాటు కలేనానాంపల్లి విద్యార్థుల నిరీక్షణ
- ఆర్థిక భారంతో చదువుకు దూరం అవుతున్న పేద విద్యార్థులు
- బీజేవైఎం నాంపల్లి



మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ శనివారం తెలంగాణ ప్రభుత్వాన్ని డిమండ్ చేస్తూ ఆయన మాట్లాడారు. ముఖ్యంగా ఇంటర్మిడిట్ అయిపోయిన తరువాత దూర ప్రాంతాలకు వెళ్ళి ఉన్నత చదువులు చదవలేక చదువు మనాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రతి సంవత్సరం మూడు ఇంటర్ కళాశాలల్లో కలిపి 500 వందల పైచిలుకు విద్యార్థులు ఇంటర్ తర్వాత పట్టణాలకి వెళ్లి చదవలేక కూలీలుగా మరల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన డిగ్రీ కళాశాల మాత్రం ఏర్పాటు చేయలేకపోతున్నారని మండి పడ్డారు. తక్షణమే స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకుని పూర్వ తాలూకా కేంద్రమైన నాంపల్లి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి నాంపల్లి మండల విద్యార్థుల బంగారు భవిష్యత్ కు తోడ్పాటు చేయాలని బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. లేని యెడల రానున్న రోజులలో విద్యార్థులతో కలిసి బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చూడతమని ఆయన హెచ్చరించారు.

## టూ టౌన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సోమనర్సయ్య




**మిర్యాలగూడ, మార్చి 21 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ గా జె. సోమనరసయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న పి.నాగార్జున ఐజి ఆఫీస్ కు అటాచ్ కాగా, ఆయన స్థానంలో నల్గొండ సిసిఎస్ లో పనిచేస్తున్న సోమనరసయ్య బదిలీపై వచ్చారు. సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది, ప్రజల సహకారంతో టూ టౌన్ పరిధిలో శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్ పార్క్

## ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఏర్పాటు

**అక్షిత ప్రతినిధి :**

క్రికెట్ అభిమానులకు కిక్ ఇచ్చే సమయం రానే వచ్చింది. శనివారం నుంచి ప్రతి రోజూ పండగే. రోజంతా అవే ఊసులు. ఆఫీస్ కాంటీనుల్లో బస్టాపుల్లో, సెలూన్ షాపుల్లో ఎక్కడ చూసినా ఇదే డిస్కషన్. సోషల్ మీడియాలో సరే సరే. దీన్ని మరింతగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది బీసీసీఐ. అందుకే ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ఫ్యాన్ పార్క్లు ఏర్పాటు చేస్తోంది. ఈసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్లను 23 రాష్ట్రాల్లోని 50 నగరాల్లో ఏర్పాటు చేయనున్నారు. %ఖూా% 2025 ఎడిషన్ మార్చి 22 ప్రారంభమై మే 25 వరకు సాగనుంది. ఈ మ్యాచ్లు జరిగే పది వారాల పాటు ఈ ఫ్యాన్ పార్క్లు క్రికెట్ అభిమానులను అలరించనున్నాయి. ఈశాన్యంలోని టిన్సుకియా (అస్సాం) నుంచి దక్షిణాన కొచ్చి (కేరళ) వరకు, ఉత్తరాన అమృత్సర్ (పంజాబ్) నుంచి పశ్చిమాన గోవా వరకు ప్యాన్స్ పార్క్లు ఏర్పాటు చేసింది. ఈ ఫ్యాన్ పార్కుల్లో మ్యాచ్ను ప్రత్యక్ష ప్రసారంతోపాటు అనేక ఎంటర్టైన్మెంట్ ఈవెంట్స్ ఆకట్టుకోనున్నాయి. సంగీతం, వినోదం, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆట జోన్, వర్చువల్ బ్యాటింగ్ జోన్, నెట్స్ ద్వారా బౌలింగ్, ఫేస్–పెయింటింగ్ జోన్లు, రెప్లికా డగౌట్లు, చీర్–ఓ–మీటర్, 360 డిగ్రీల ఫోటోసహా ఫుల్ ప్యాక్తో ఈ ఫ్యాన్ప్యార్కులు సిద్ధమయ్యాయి. తొలిసారిగా 2015లో ఈ ఫ్యాన్ పార్క్ కాన్సెప్టును ప్రారంభించారు. అప్పటి నుంచి క్రికెట్ అభిమానులకు అనేక అనుభూతులు పంచుతోంది. దేశంలోని ప్రతి మూలకు ఐపీఎల్ థ్రిల్ను తీసుకెళ్లడంలో విజయం సాధించింది. దీన్ని మరింత దూరం తీసుకెళ్లేందుకు ఇప్పుడు మరిన్ని నగరాల్లో విస్తరించింది. ఈ సీజన్లో మొదటి ఫ్యాన్ పార్క్లు రోహ్తక్ (హర్యానా), బికనీర్ (రాజస్థాన్), గ్యాంగ్టక్ (సిక్కిం), కొచ్చి (కేరళ), కోయంబత్తూర్ (తమిళనాడు)లలో ప్రారంభమవుతాయి. వారాంతంలో వివిధ రాష్ట్రాల్లోని నగరాల్లో ఈ ఫ్యాన్ పార్క్లు ఏర్పాటు చేయనున్నారు. ఎక్కువ మంది అభిమానులతో ఎంగేజ్ అయ్యేలా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తొలిసారిగా ఈ సీజన్లో ఆంధ్రప్రదేశ్లోని కాకినాడలో ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో ఉంది. ఇప్పుడు మరొకటి యాడ్ చేశారు. తెలంగాణలో చూసుకుంటే రెండు ప్రాంతాల్లో ఈ ఫ్యాన్ పార్క్లు ఉన్నాయి. ఒకటి నిజామాబాద్లో ఉంటే రెండోది వరంగల్లో ఉంది. దిమాపూర్ (నాగాలాండ్), కారైకల్ (పుదుచ్చేరి), మంభుం, పురులియా (పశ్చిమ బెంగాల్), రోహ్తక్, టిన్సుకియాలలో కూడా తొలిసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్లు ఏర్పాటు చేస్తున్నారు. "ఐపీఎల్ టోర్నమెంట్ను భారతదేశంలోని ప్రతి అభిమానికి చేరువ చేసేందుకు %ఖూా% ఫ్యాన్ పార్కులదే కీలకపాత్ర" అని %ఖూా% ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ అన్నారు. దీన్ని వివిధ ప్రాంతాల్లో అచ్చం స్టేడియం అనుభూతి ఇచ్చేలా వీటిని రూపొందించామన్నారు. అక్కడు వచ్చిన అభిమానులు స్టేడియంలో ఉన్న ఫీలింగ్ కలిగించడమే తమ లక్ష్యమని అని అన్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులతో ఐపీఎల్ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది అభిప్రాయపడ్డారు. గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ... "%ఖూా% ఫ్యాన్ పార్కులను స్టేడియంలకు మించి అభిమానులను ఆకట్టుకునే చేయాలనే మా నిబద్ధతను నిదర్శనం. 2015లో ప్రారంభించినప్పటి నుంచి లక్షల మంది అభిమానులకు %ఖూా% థ్రిల్ అందించింది, మరపురాని అనుభవాలు కలిగించింది. ఈ సారి షెడ్యూల్ 50 నగరాలను కవర్ చేస్తున్నాం. %ఖూా% అనుభవాన్ని మరింత మంది అభిమానుల వద్దకు తీసుకెళ్లడానికి ఉత్సాహంగా ఉన్నాం. క్రికెట్ స్ఫూర్తి, %ఖూా% మాయాజాలం దేశంలోని ప్రతి మూలకు చేరుకుంటుందని ఆశిస్తున్నాన." అని తెలిపారు.

# భగత్ సింగ్ ఆశయాలు సాధించాలి




**మిర్యాలగూడ, మార్చి 21: అక్షిత ప్రతినిధి :**

స్వాతంత్ర్య సమర యోధుడు షహీద్ భగత్ సింగ్ ఆశయాలు సాధించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 94 వ వర్థంతి ని స్థానిక ప్రకాష్ నగర్ లో ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ నూనూగు మీసాల వయసులో ఉరికంబాన్ని ముద్దాడారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన యోధుడు షహీద్ భగత్ సింగ్ ఆశయాలు సాధించాలన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భగత్ సింగ్ కోరుకున్న సమసమాజం కోసం ఉద్యమించాలన్నారు. అందరికీ సమాన విద్య అందరికీ ఉపాధి కొరకు ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ సంఘాలు అనేక ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాలపైన నేటి యువత ఉద్యమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటప్పుడే భగత్ సింగ్ కు నిజమైన నివాళి అర్పించిన వారిమౌతామన్నారు. కార్యక్రమంలో బావండ్ల పాండు,దేశీరాం నాయక్,సాంబ నాయక్,పతాని శ్రీను,సైదా,జగన్,తరుణ్, పవన్,గని,సైదులు,చందు, నుమాన్ పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే విషయ పరిజ్ఞానం

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి, డిఏస్పీ రాజశేఖరరాజు

**మిర్యాలగూడ, మార్చి21 అక్షిత ప్రతినిధి :**

పుస్తక పఠనంతోనే విషయ పరిజ్ఞానం అందుతుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు నవ తెలంగాణ పబ్లికేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులో ఏర్పాటుచేసిన నవ తెలంగాణ పుస్తక ప్రదర్శనను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకం చదవడం అలవాటు చేసుకోవడం వల్ల విషయ పరిజ్ఞానంతో పాటు విజ్ఞానం అందుతుందని చెప్పారు. గతంలో మేధావులు పుస్తకాలను చదివివారని వాటి ద్వారా నేర్చుకున్న విషయాన్ని ప్రజలకు వివరించి చైతన్య పరిచే వాళ్ళని చెప్పారు. ఇప్పుడు సోషల్ మీడియా వచ్చాక పుస్తక పఠనం మర్చిపోయారని చెప్పారు. గూగుల్ యాప్ ద్వారా అన్ని విషయాలను క్లుప్తంగా తెలుసుకుంటున్నారని, దాని ద్వారా పూర్తి సమాచారం తెలుసుకోలేకపోతున్నారని చెప్పారు. పుస్తకాలలోనే పూర్తి సమాచారం ఉంటుందని తెలిపారు. చిన్నారుల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు ఉపయోగపడే పుస్తకాలు నవతెలంగాణ దొరుకుతాయన్నారు. యువకులకు నిరుద్యోగులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని పట్టణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశు రాములు, ఎండి అంజద్, లక్ష్మీనారాయణ, డాక్టర్ జె రాజు, కిరణమ్మాయి, మాధవ రెడ్డి, నవతెలంగాణ డివిజన్ రిపోర్టర్ ఎండి ఆయూబ్, డివిజన్ ఇంచార్జ్జి చాడ శ్రీనివాస్ రెడ్డి రిపోర్టర్ వాడ పల్లి రమేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, బుక్ హౌస్ ఇంచార్జ్జి రఘువరుణ్ పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA







# నిమిషానికి 90వేలు..!

ఒక నిమిషం వీడియోకు రూ.90వేలు చార్జ్ చేశామని, ఇలా సుమారు15 వీడియోలు ప్రమోట్ చేసినట్లు పంజాగుట్ట పోలీసుల విచారణలో సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లు చెప్పినట్లు తెలిసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన విష్ణుప్రియ, రీతూచౌదరిలు గురువారం పంజాగుట్ట పీఎస్‌లో విచారణకు హాజరయ్యారు. ఈ ఇద్దరిని రాత్రి తొమ్మిదిగంటల వరకు పోలీసులు విచారించారు. విష్ణుప్రియను సుమారు పదిగంటలపాటు, రీతూ చౌదరిని ఆరుగంటలపాటు పంజాగుట్ట డిఐ శ్రవణ్ ఆధ్వర్యంలో విచారించారు.



# ఈ సినిమా చూశాక అమ్మాయిలు జాగ్రత్త పడతారు: రామ్‌గోపాల్ వర్మ

సత్య యాదు, ఆరాధ్య దేవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'శారీ'. ఆర్జీవి, ఆర్వీ ప్రొడక్షన్స్ పతాకంపై రవిశంకర్ నిర్మించారు. సైకలాజికల్ థ్రిల్లర్‌గా దర్శకుడు గిరికృష్ణ తెరకెక్కించారు. ఏప్రిల్ 4న పాన్ ఇండియా స్థాయిలో విడుదలకానుంది. గురువారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఈ చిత్రానికి కథనందించిన ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ మాట్లాడుతూ 'మన వ్యక్తిగత విషయాలను అందరితో షేర్ చేసుకోవడం వల్ల జీవితంలో చాలా ఇబ్బందులొస్తాయనే అంశంతో ఈ చిత్రాన్ని నిర్మించాం. ఈ సినిమా చూశాక అమ్మాయిలు జాగ్రత్త పడతారు' అన్నారు. తనకిది డ్రీమ్ ప్రాజెక్ట్ అని కథానాయిక ఆరాధ్యదేవి ఆనందం వ్యక్తం చేసింది.





# ప్రేమ వెల్లువలో.. శ్రీనిధి శెట్టితో నాని రొమాన్స్

సక్సెస్‌ఫుల్ హిట్ ఫ్రాంచైజీలో భాగంగా వస్తున్న మూడో చిత్రం 'హిట్-ది థర్డ్ కేస్'. నాని కథానాయకుడిగా శైలేష్ కొలను దర్శకత్వంలో ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. శ్రీనిధి శెట్టి కథానాయిక. మే 1న విడుదలకానుంది. ఈ సినిమాలో 'ప్రేమ వెల్లువ..' అనే తొలి గీతాన్ని ఈ నెల 24న రిలీజ్ చేయబోతున్నారు. మెలోడీ ప్రధానంగా సాగే యుగళగీతమిదని, మిక్కీ జే మేయర్ కంపోజ్ చేసిన ట్యూన్ అందరిని అలరిస్తుందని, ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ప్రచార చిత్రాలు సినిమాపై మంచి హైప్‌ను క్రియేట్ చేశాయని దర్శకుడు పేర్కొన్నారు. వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ సంస్థలు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి.



# అందుకే ఆ టైటిల్ పెట్టాం

'ప్రతి మనిషికి జీవితంలో ఓ లక్ష్యం ఉంటుంది. ఓ పనిని మనం ఎలా చేస్తున్నామన్నది చాలా ఇంపార్టెంట్. కొందరు డిఫరెంట్‌గా వాళ్ల టాస్క్‌ని కంప్లీట్ చేయాలని చూస్తారు. అలాంటి వారికి మనం క్రాక్ అంటుంటాం. అందుకనే ఈ సినిమా ఆ టైటిల్ పెట్టాం' అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రం 'జాక్-కొంచెం క్రాక్'. వైష్ణవి చైతన్య కథానాయిక. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం ఈ సినిమా నుంచి ఓ రొమాంటిక్ గీతాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ హీరో క్యారెక్టరైజేషన్ నచ్చి ఈ సినిమాలో నటించడానికి ఒప్పుకున్నానని, ప్రేక్షకులను నవ్విస్తూనే బాధ్యతాయుతమైన పాత్రలో కనిపిస్తానని చెప్పారు. అన్ని వయసుల వారికి కనెక్ట్ అయ్యే కథాంశమిదని నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# వేసవిలో వినోదాల జల్లు

శ్రీవిష్ణు కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సింగిల్'. కార్తీక్‌రాజు దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్ పతాకంపై విద్యా కొప్పినీడి, భానుప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మే 9న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆద్యంతం ఆహ్లాదభరితంగా సాగే ఎంటర్‌టైనర్ ఇది. శ్రీవిష్ణు పాత్ర డిఫరెంట్ షేడ్స్‌తో సాగుతుంది. చక్కటి వినోదంతో ఆకట్టుకుంటుంది' అని చిత్రబృందం పేర్కొంది. కేతికశర్మ, ఇవాన, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, సంభాషణలు: భాను భోగవరపు, నందు సవిరిగాన, రచన-దర్శకత్వం: కార్తీక్‌రాజు.

# తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్

## సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది.. మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది.. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్దం.. గేమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు- చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే.. స్కిల్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సూచించారు. స్కిల్ గేమ్, నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు.. ప్రతి గేమ్ వలన నష్టాలు ఉన్నాయి.. స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైనా లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భారత చట్టాల ప్రకారం ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

## చారిత్రక నిర్ణయమని మందకృష్ణ అభినందన



**అమరావతి అక్షిత ప్రతినిధి :**

ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం చారిత్రక విజయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబుదే కీలక పాత్ర అన్నారు. 1997-98లో తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ విజయం 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చంద్రబాబు న్యాయం వైపే నిలబడ్డారు. ఇచ్చిన మాట కోసం ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1996లో మహాసభకు వచ్చి ఎస్సీ వర్గీకరణకు తొలిసారి హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషిచేశారు. చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకొని 1997లో పాదయాత్ర ప్రారంభించా. మోదీ, అమిత్ షా, వెంకయ్య, కిషన్ రెడ్డి.. మాకు అండగా నిలిచారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇచ్చారు. జగన్ అధికారంలో ఉంటే గనక ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకు జగన్ మాకు అనుమతి ఇవ్వలేదు. ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాన్ని వైకాపా ఇంకా చెప్పలేదు. చంద్రబాబు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని కొనియాడారు.

# సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌కొప్పుల వేణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

**సూర్యాపేట:అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి కి సూర్యాపేట జర్నలిస్టులు శుక్రవారం వైట్ హౌస్ లో శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కందుకూరి యాదగిరి, విక్రం రూథర్ ధూపాటి శ్యాంబాబు మామిడి శంకర్ దుర్గం బాలు మామిడి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో పొమ్మనలేక పొగపెట్టారు

## ఓడిని రజనీని పేటకు ఇన్‌ఛార్జ్ చేశారు

## త్వరలోనే టిడిపిలో చేరుతానన్న మర్రి రాజశేఖర్

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత విడదల రజిపై మాజీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో గుర్తింపు లేదు.. తనను చులకనగా చూశారని ధ్వజమెత్తారు. శుక్రవారం మర్రి రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.. రజినీని బలోపేతం చేయడానికి తనను అవమానించారని మండిపడ్డారు. త్వరలో టీడీపీలో చేరుతానని మర్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. వైసీపీ నుంచి తాను వెళ్లిపోవడానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి వైఖరీనే కారణమని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తామని ఇవ్వలేదని మర్రి రాజశేఖర్ చెప్పారు. 2023 చివర్లో ఎమ్మెల్సీ ఇచ్చారని మర్రి రాజశేఖర్ గుర్తుచేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన రజినీని చిలకలూరిపేట ఇన్‌చార్జ్‌ని చేశారని చెప్పారు. వైసీపీకి మర్రి రాజశేఖర్ రాజీనామా చేయడంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత విడదల రజినీ స్పందించారు. మర్రి రాజశేఖర్ ఆత్మ విమర్శ చేసుకోవాలని విడదల రజనీ అన్నారు. మర్రి కుటు-ంబానికి వైఎస్ కుటు-ంబం ఎంతో గౌరవం ఇచ్చిందని తెలిపారు. మర్రి గెలుపు కోసం వైఎస్సార్ ప్రచారం చేశారని గుర్తుచేశారు. రెడ్‌బుక్ పాలనలో తన వాయిస్ వినిపించి ఉంటే.. మర్రి గౌరవం ఇంకా పెరిగి ఉండేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చెబితేనే తాను గుంటూరు వెస్ట్ నుంచి పోటీ- చేశానని విడదల రజినీ తెలిపారు. మర్రి రాజశేఖర్ రాజీనామా ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. ఎమ్మెల్సీకి రాజీనామా చేసిన తర్వాత ఆయన శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను మర్రి రాజశేఖర్ కోరారు. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో టీ-డీపీలో (÷ఉ) చేరుతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. రాజీనామాకు ముందు రాజశేఖర్‌ను వైసీపీ అగ్రనేతలు బుజ్జగించేందుకు ప్రయత్నించారు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను టీ-డీపీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నానని మర్రి రాజశేఖర్ అన్నారు.

# రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

## హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు


## తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం

## కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి

## ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు

## రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**



రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

# ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో నోట్ల కట్టలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతో పాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదిలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు- తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాల ని వారు కోరినట్లు- తెలుస్తోంది. జస్టిస్ వర్మ నివాసంలో మార్చి 14న అగ్నిప్రమాదం జరగగా అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పారు. అదే సమయంలో వర్మ నివాసంలో భారీగా నడదును గుర్తించి, ఐటి అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాద సమయంలో వర్మ నగరంలో లేరు. ఈ క్రమంలో ఆరోపణలు రావడంతో కొలీజియం విచారణ చేపట్టింది. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి. ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరనుంది.. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే పక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు- తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీజియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియరావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్రస్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భ్రాం÷-రతి

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం, 22 మార్చి 2025 పేజీలు : 8



సజావుగా పది పరీక్షలు



వార్త 6లో

# సజావుగా పది పరీక్షలు



## కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

10వ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభం కాగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి మరియు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్లతో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రానికి కేటాయించిన విద్యార్థులు, హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.





## పది పరీక్ష కేంద్రం తనిఖీ

వార్త 7లో



## నడిగూడెంలో చలివేంద్రంను ప్రారంభించిన ఎంపీడీవో

వార్త 6లో

## బడ్జెట్ పై అద్భుతమైన ప్రసంగం చేసిన హరీష్ రావుకు ఎమ్మెల్సీ తాత మధు ధన్యవాదములు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

బడ్జెట్ పై తెలంగాణ శాసనసభ లో అద్భుతమైన ప్రసంగం చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలిసి పుష్పగుచ్ఛం అందించే కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



వార్త 2లో



## రైతుల పంట పొలాలకు నీళ్లు అందజేస్తాం

వార్త 8లో

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కె.వి.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు కష్టపడి పని చేస్తే అన్ని రంగాలలో రాణించవచ్చని, అందుకు ప్రభుత్వం ఎన్నో విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఇంట్లో మహిళ చదువుకుంటే ఆ ఇల్లు విద్యాలయంగా పెంపొందుతుందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు మహిళ చేస్తున్న కృషి ఎనలేనిగాని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను, అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి చరిత, ఉద్యాన శాఖ అధికారి శ్వేత, ఏపీ డి నారద, జి సి డి ఓ సరిత, ప్రాజెక్టుల సిడిపిఓలు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావివ్వరాదు

## కలెక్టర్ విజయేందిర బోయి

## పది పరీక్షా కేంద్రాలతనిఖీ

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

పదవ తరగతి పరీక్షలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహాత్మా గాంధీ రోడ్,క్రీస్తు జ్యోతి విద్యాలయం, భూత్పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం



చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి తొలి రోజు పరీక్షలకు మొత్తం12785 మంది విద్యార్థులు నమోదు కాగా, వీరిలో 12744 మంది హాజరై,99.68 హాజరు శాతం నమోదయ్యిందని ,41 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. భూత్పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు ఉన్నారు.




# బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జిగా దినేష్

## బీఎస్పీ పటిష్ఠతకు కృషి

## పుట్టల దినేష్ కుమార్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



బీఎస్పీ మిర్యాలగూడ అసెంబ్లీ ఇంచార్జిగా పుట్టల దినేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మంద ప్రభాకర్, జిల్లా పార్టీ ఇంచార్జీ కత్తుల కాన్సిరాంలుఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయమై దినేష్ కుమార్ మాట్లాడుతూ బీఎస్పీ పటిష్ఠతకు కృషి చేస్తానన్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ పట్టణంలోని అన్ని వార్డుల్లో బూతు స్థాయి, మండల కమిటీలను వేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. బహుజన సమాజ్ పార్టీ నిర్మాణంలో భాగంగా బూతు స్థాయి నుండి సెక్టార్ అసెంబ్లీ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడానిక, నా మీద నమ్మకంతో నన్ను మిర్యాలగూడ నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించినందుకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, అదేవిధంగా నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ కత్తుల కాన్సిరాం, జిల్లా అధ్యక్షులు మామిడి సైదులుతో పాటు నా నియామకానికి సహకరించిన మిర్యాలగూడ నియోజకవర్గ బీసీ ఇంచార్జ్ కుందార రమేష్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# గంగారం లో పాలాభిషేకం

**వికారాబాద్,అక్షిత,బ్యూరో :**

ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఎస్సీ జనాభా దామాషా ప్రకారం ఎస్సీలకు జరగాల్సిన న్యాయమైన పోరాటాన్ని గ్రహించి చరిత్రక తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టును స్వాగతిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదట ఏబిసిడి వర్గీకరణ చేయడం జరిగింది దీనికి వికారాబాద్ జిల్లా వికారాబాద్ నియోజకవర్గంలోని గంగారం లో పాలాభిషేకం చేయడం జరిగింది దీనికి గంగారం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజ్ ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు గొప్పనైనది ఇట్టి విషయంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేసిన కృషి ఫలించినది అందుకు గ్రామం గంగారం 16వ వార్డు వికారాబాద్ మున్సిపల్ నందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్యమంత్రి మరియు స్పీకర్ పాలాభిషేకంతో చేయడం జరిగింది.



# జలం లేనిదే జీవం లేదు.... నీటి వృధాను అరికడదాం....

## ఆర్థిక సామాజిక విశ్లేషకులు బడుగుల సైదులు.



కోదాడ అక్షిత ప్రతినిధి

ఐక్యరాజ్యసమితి లక్ష్యం 2030 నాటికి అందరికీ మంచినీరు, పారిశుద్ధ్యం అనే సుస్థిర అభివృద్ధి సాధన కోసం ప్రతి ఒక్కరం, ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి వృధా చేయకుండా, అవసరానికి తగ్గట్టు ప్రతిరోజు నీటి వినియోగంలో మార్పులు చేసుకోవాలని మార్చి 22 "ప్రపంచ జల దినోత్సవం" సందర్భంగా ఆర్థిక సామాజిక విశ్లేషకులు బడుగుల సైదులు, శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా కోరారు. ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని "అంతర్జాతీయ హిమానీ నదాల సంరక్షణ" సంవత్సరంగా ప్రకటించినట్లు తెలిపినారు. మంచినీటి ప్రాధాన్యతను గుర్తించి ప్రపంచ నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. త్రాగునీరు, వ్యవసాయం, పరిశ్రమ స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి ఆరోగ్యకరమైన పర్యావరణం పరిశుభ్రత అవసరమని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ప్రకారం పారిశుధ్యం పరిశుభ్రమైన నీరు లేకపోవడం వలన కలిగే వ్యాధుల కారణంగా ప్రతి సంవత్సరం 14 లక్షల మంది మరణిస్తున్నారు ప్రపంచంలో దాదాపుగా 25 శాతం మందికి పరిశుభ్రమైన నీరు అందుబాటులో లేదు. నీటిని అవసరానికి మించి ఉపయోగించకుండా, నీటి నష్టాన్ని, నీటికాలుష్యాన్ని నివారించడం పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారానే భూమిపై సకల ప్రాణుల మనుగడ సాధ్యం అన్నారు. ప్రజలందరికీ పరిశుభ్రమైన త్రాగునీరు, పారిశుద్ధ్యం అందించడం, నీటి సద్వినియోగం, మంచినీటి వనరుల సంరక్షణ పై ప్రజలలో చైతన్యం తీసుకురావడం ఆధునిక ప్రభుత్వాల ప్రధాన బాధ్యతని తెలియజేసినారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

చేర్యాల, అక్షిత ప్రతిని: విద్యార్థులు మీ అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని బిఆర్ఎస్ ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు పాల బాలరాజు అన్నారు. శుక్రవారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాల బాలరాజు ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలో పదవ తరగతి తొలిమెట్టు అని, కనుక మీ అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోయిని హరి,మిత్ర యూనిట్ అధినేత ఉపేందర్, కలవాల మాధవరెడ్డి, పాఠశాల హెచ్ఎం ఐలయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ సర్కారు అండతో అనతికాలంలోనే చారిత్రక విజయాలు సాధించాం

**ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి**

**-33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించుకున్నాం**

**-గ్రామ స్థాయిలో 10,954 పోస్టుల ఏర్పాటు చారిత్రక విజయం**

**-పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను మాతృ సంస్థ లోకి తీసుకోవడం అతిపెద్ద విజయం**

**-తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరించుకున్నాం..**

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశానికి భారీగా తరలివచ్చిన రెవెన్యూ ఉద్యోగులు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఎన్నో చారిత్రక పోరాటాలకు జాతీయ స్థాయి ఉద్యమాలకు పురుడు పోసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక నుండి తెలంగాణ ఉద్యోగ జేఏసీ తన ఆత్మీయ సమ్మేళన సమావేశాల విజయ యాత్రను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రివర్గం ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ప్రభుత్వంలోని ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలు సొంతం చేసుకుని తెలంగాణ ఉద్యోగ జేఏసీ రాష్ట్రంలోని ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిందని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం లోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఖమ్మం భద్రాద్రి జిల్లాల రెవిన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం గా ఉద్యోగులకు అండగా నిలుస్తూ ఉందన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం సహకారంతో అనేక విజయాలు సాధించి ఉద్యోగులు ఆత్మాభిమానాన్ని రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజా సంక్షేమానికి అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఖమ్మంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని లచ్చిరెడ్డి రెవెన్యూ ఉద్యోగుల హర్షధ్వానాల నడుమ సగర్వంగా ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ అనతి కాలంలోనే ఎన్నో చారిత్రక విజయాలు సాధించుకున్నామని తెలిపారు. 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడం, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు కొత్త మండలాలలో పోస్టుల మంజూరు జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం తహశీల్దార్లు, ఆర్డీఓలు జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ పూర్వ వీఆర్ఏ వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడం పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. 10 సంవత్సరాల తర్వాత, 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా మంజూరు, 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు మనం కోరుకుంటున్న సంక్షేమమే కావచ్చు ఇతర శాఖాపరమైన పదోన్నతులు బదిలీలు మరియు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఏర్పడింది. అందులో భాగంగానే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని విజయాలు సాధించుకుంటామని లచ్చిరెడ్డి తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పాటు డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు రమేష్ పాక టిజిటిఏ



సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారావు డిప్యూటీ మంగీలాల్ టిజిటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు తూమాటి శ్రీనివాస్ టిజీటీఏ భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ భద్రాద్రి జిల్లా టీజీ అర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భద్రూనాయక్ గుండు రాజులు టీజీటీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జాదవ్ మాణిక్యరావు ప్రధాన కార్యదర్శి ప్రతాప్ టీజీ ఆర్ ఎస్ ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అభిరామ్ మురళి టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి వి భిక్షం వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఒకే దేశం- ఒకే భాష-ఒకే ఎన్నిక పేరుతో ప్రజల మధ్య ఐక్యత లేకుండా విద్వేషాలు రెచ్చగొడుతున్న మోడీ

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు,సమాజానికి ఎలాంటి ఉపయోగం లేని విధానాలను అవలంబిస్తూ, ఒకే దేశం ఒకే భాష ఒకే ఎన్నిక పేరుతో ప్రజల మధ్య ఐక్యత లేకుండా విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని మధ్యయుగాల వెట్కపు తీసుకెళ్తూన్నాడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. ఈరోజు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎన్ లో సిపిఎం జిల్లా కమిటీ మరియు మండల కార్యదర్శిల సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. బిజెపియేతర రాష్ట్రాలపై కక్ష గట్టి అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను అప్రతిష్ట పాలు చేస్తుందని అన్నారు. రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ కేంద్రమే పెత్తనం చేయాలని చూస్తుందన్నారు. పెరుగుతున్న ధరలను,నిరుద్యోగాన్ని అదుపు చేయడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాల రద్దు కోసం పోరాడిన సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి రైతాంగం ఢిల్లీలో ఆందోళన చేస్తుంటే బుల్లోజర్లతో రైతాంగ ఉద్యమాన్ని అణగదొక్కుతుందని అన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడానికి చట్టం చేయకపోవడం దుర్మార్గం అన్నారు. కార్మిక రంగంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల వలన కార్మికుల హక్కులు నిర్వీరమవుతున్నాయని అన్నారు. కులం పేరుతో మతం పేరుతో ప్రజలను మభ్యపెట్టె విధానాలను విడనాడాలని అన్నారు. బలవంతంగా హింది భాషను అన్ని రాష్ట్రాల ప్రజలపై రుద్దాలని చూస్తుందని అన్నారు.దక్షిణాది రాష్ట్రాలలో డిలిమిటేషన్ పేరుతో పార్లమెంట్ సీట్ల సంఖ్యను కుదించే ఆలోచనలు విరమించుకోవాలని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు ఏజెండాగా పనిచేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో ఇచ్చిన ఆరు పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. ఖజానాలో నిధులు లేవని దాని వల్ల ఆరు గ్యారంటీలు అమలు చేయలేక పోతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేసిన విషయం తెలిసి కూడా ఎన్నికల హామీలు ఇచ్చి వాటిని అమలు పరచడంలో చిత్తశుద్ధి లేదని అన్నారు. 15 మాసాల రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన తీవ్రమైన వ్యతిరేకతను మూటగట్టుకుందని, ప్రజలు ఆశించిన విధంగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగించడం లేదని అన్నారు. బీసీ రిజర్వేషన్ లు, ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదించడం వరకే పరిమితం కావద్దని చిత్తశుద్ధితో వాటిని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో బిజెపికి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కేంద్రం నుండి రాష్ట్రానికి నిధులు రాబట్టకుండా ఉత్సవ విగ్రహాలుగా మిగిలారని అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిన కేంద్ర మంత్రులు, ఎంపీలు నోరు విప్పకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర విభజన హామీల అమలు చేయడానికి కేంద్ర మంత్రులు చొరవ చూపడం లేదని తెలిపారు. ఇటీవల ఉత్తర తెలంగాణలో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రలోభాలతో బీజేపీ గెలిచిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు తీవ్రతరం చేయాలని, వారి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ఎండగట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను సమీకరించి ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్,వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు,బుర్ర శ్రీనివాస్,కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం,పల్లె వెంకట్ రెడ్డి, షేక్ యాకొబ్, దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు, పాండు నాయక్, మిట్టగడుపుల ముత్యాలు, షేక్ సైదా,బెల్లంకొండ సత్యనారాయణ,జూలకంటి విజయలక్ష్మి,బచ్చలకూరి స్వరాజ్యం వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్, పార్టీ మండల కార్యదర్శిలు రాపోలు సూర్యనారాయణ,వజ్జె శ్రీను, పోసనబోయిన హుస్సేన్, గుంజ వెంకటేశ్వర్లు, సాయికుమార్,నాగటి చిన్న రాములు,బాలు నాయక్ దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌కొప్పుల వేణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి కి సూర్యాపేట జర్నలిస్టులు శుక్రవారం వైట్ హౌస్ లో శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కందుకూరి యాదగిరి, బిక్షం రూథర్ ధూపాటి శ్యాంబాబు మామిడి శంకర్ దుర్గం బాలు మామిడి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు 22న పాదయాత్ర

## సీపీఎం నేతలు మల్లేష్, వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ మార్చి 21 అక్షిత ప్రతినిధి :**

సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా ఈ నెల 22న చేపట్టే పాదయాత్ర విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు డి. మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వి. వెంకటేశ్వర్లు కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్నటువంటి బైపాస్ రోడ్డులో నాలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగి దాదాపు ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి పనులు ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు ఆయా జంక్షన్ల వద్ద జరుగుతు ఉన్నాయన్నారు. అనేకమంది సామాన్య ప్రజానీకం వారి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. . నిరసిస్తూ రేపు ఉదయం 9 గంటలకు వై జంక్షన్ నుండి ఈదులగూడెం సుందరయ్య విగ్రహం వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయడానికి మిర్యాలగూడ నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఉదయం 8:30 నిమిషాల లోపు ఎర్రచొక్కాలు ధరించి పార్టీ ఆఫీసుకు చేరుకోవాలన్నారు.

# విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణి

**శాలిగౌరారం మార్చి 21 అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం మండలం లోని శాలిగౌరారం జడ్పి స్కూల్, గీతాంజలి హైస్కూల్, మాదారం లోని జడ్పి స్కూల్ ల్లోని మూడు పదవ తరగతి పరీక్షా కేంద్రాలలోని విద్యార్థులకు చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ దాత యంగలి రామకృష్ణ గౌడ్ మజ్జిగ ప్యాకెట్లను శాలిగౌరారం తహసీల్దార్ శ్రీ పి. యాదగిరి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మారోజు వెంకటాచారి,ఉపాధ్యక్షులు రాపాక రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఖమ్మం ప్రాంతీయ నూతన డిప్యూటీ ఆర్ఎం గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వి మల్లయ్య

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్టీసీ ఖమ్మం రీజియన్ నూతన డిప్యూటీ రీజినల్ మేనేజర్ గా వి.మల్లయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మం రీజినల్ మేనేజర్ కార్యాలయానికి చేరుకున్న వి.మల్లయ్య మర్యాద పూర్వకంగా రీజినల్ మేనేజర్ ఎ.సరిరాం ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నూతన డిప్యూటీ ఆర్ఎం కు రీజనల్ మేనేజర్ సరిరాం స్వాగతం పలికి శాలువాతో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తన ఛాంబర్ లో నూతన డిప్యూటీ రీజినల్ మేనేజర్ గా మల్లయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన బస్ స్టేషన్ లో సిబ్బందికి చల్లటి మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.నూతన డిప్యూటీ ఆర్ఎం గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వి.మల్లయ్య కు పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ అకౌంట్స్ ఆఫీసర్ బాలస్వామి ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామయ్య ఆర్ఎం కార్యాలయం అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు ఆర్ఎం కార్యాలయం సిబ్బంది రాములు ఫిర్దోష్ ఆర్టీరావు సైదులు జీవీలు ఎమ్ఐఎస్ రాజేష్ ఎమ్మెస్ నారాయణ(విక్కీ) సీతారామారావు రమేష్ రెడ్డి కరీమ్ రాజేష్ జీవా శ్రీనివాస్ ఆర్ఎంయిూ కృష్ణ రామారావు స్టేషన్ మేనేజర్ సతీష్ కంట్రోలర్లు మాధవరావు మల్లయ్య కోటయ్య రాజేష్ ఆర్టీసీ కానిస్టేబుల్ యాకూబ్ పాషా తదితరులు అభినందనలు తెలిపారు.

# ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్,



**నిజామాబాద్, మార్చి 21 :**

పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమవగా, తొలి రోజునే కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం ల నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. కాగా, జిల్లాలో 22,774 మంది విద్యార్థిని, విద్యార్థులకు గాను తొలి రోజున 22,715 మంది పరీక్షకు హాజరయ్యారని, 59 మంది గైర్హాజరు అయ్యారని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కవిత,ఉన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి.

## గండూరి పావని కృపాకర్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మాజీ ఎమ్మెల్యే లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ దోసపాటి గోపాల్ , టెక్స్టైల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండూరి శంకర్, 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్లో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని వా రు ప్రారంభించి మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో డబ్బు కన్నా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం కొరకు తమ వంతు సహకారంగా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని ప్రజలంతా నమ్ముతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం కానీ సాయంత్రం కానీ అరగంట పాటు వ్యాయామం చేసేలా దినచర్యనిరూపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు వ్యాధులకు సంబంధించిన 18స్టాల్స్ ఏర్పాటుచేసి 1200 మందికిఉచిత వైద్య పరీక్షలు నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టెక్స్టైల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండూరి శంకర్ లయన్స్ క్లబ్ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వరరావు, దేవి రెడ్డి రవీందరెడ్డి,లక్ష్మారెడ్డి ,దూలంనగేష్ ,కర్నాటిసురేందర్ ,కుమ్మరి కుంట్ల లింగయ్య, తల్లాడ రామచంద్రయ్య ,బెజగం ఫణి, సింగిరి కొండ ప్రదీప్ ,పావని యాదగిరి ,బజ్జూరి శ్రీనివాస్, కుక్కడపు బిక్షం ,ఇస్మాయిల్ సందీప్ ,వార్డు ప్రజలు పాల్గొన్నారు

# కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ్ భారత్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి లో జాతీయ చొరవ స్వచ్ఛ్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ఆసుపత్రులలో పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతోడాక్టర్ విజయలక్ష్మి డి సి హెచ్ ఓ కామారెడ్డి తన బృందంతో కలిసి కొండాపూర్ ఆసుపత్రిని సందర్శించారు.సూపరిండెంట్ డాక్టర్ రాగిణి రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.స్వచ్ఛ భారత్ శుభ్రత, పరిశుభ్రత, పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతోనే ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నా మని, రోగులకు ఇన్ఫెక్షన్ లను రాకుండా నియంత్రించ వచ్చు అని అన్నారు. డి హెచ్ కొండాపూర్లో కాయకల్ప్ అసెస్మెంట్ పూర్తి చేసారు, ఈ కార్యక్రమంలో ఆర్ .ఎం .ఓ, డాక్టర్ చంద్ర కృష్ణ డాక్టర్లు, నర్సులు, ఆయాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 10వ తరగతి పరీక్షా కేంద్రాలు పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

**అక్షిత ప్రతినిధి**

శుక్రవారం నుండి జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో సందర్శించిన జిల్లా ఎస్పీ నర్సింహా శుక్రవారం జిల్లా కేంద్రంలో పదవ తరగతి పరీక్ష జరుగుతున్న ప్రభుత్వ పాటశాల జెడ్పి బాలికలు, నెంబర్.2, అంజిలి స్కూల్ కేంద్రాలు సందర్శించ పరీక్షా సరళి పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలుఅడిగితెలుసుకున్నారు. ఎక్కడ కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ను సమర్ధంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని, ఎవ్వరూ కూడా అవకతవకలకు పాల్పడవద్దని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు రావాలని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు అన్నారు. ఎస్పి వెంట పట్టణ ఎస్ ఐ ప్రవీణ్, బందోబస్తు సిబ్బంది ఉన్నారు.



# సజావుగా పది పరీక్షలు

**మిర్యాలగూడ మార్చి 21 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎస్సి పరీక్షలు 12 పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి. ఆయా పరీక్ష కేంద్రాల్లో సుమారు 2737 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2732 మంది హాజరయ్యారు, ఐదుగురు గైర్ హాజరయ్యా రు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోగా ఆయా కేంద్రాల గేటు వద్ద పరీక్ష సిబ్బంది, పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో జీరాక్స్ సెంటర్ లు మూసి ఉంచారు. డిఎస్పీ కె. రాజశేఖరరాజు పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్య పనులు మునిసిపల్ అధికారులు చేపట్టారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు.

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పెట్టిన విధంగా ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

## -తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని 250 గజాల ఇంటి స్థలం నెలవారి పెన్షన్ అందించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న కూసుమంచి మండలం చెగోమ్మ గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కమిటీ సమావేశం అంబాల రామారావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య మాట్లాడుతూ సీమాంధ్ర దోపిడీ దారులకు పై ఎన్నో పోరాటలు త్యాగాలు చేశామని 12 వందల మంది తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకోటం వలన సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో మా బ్రతుకులు బాగుపడతాయని ఉద్యమనాయకుడు కేసిఆర్ కు అధికారం అప్పజేప్పితే అయన కుటుంబం తెలంగాణ ఖజానాను మొత్తం లూటి చేసిందు.అమర వీరుల ఆకాంక్షలను ఆశయాలను తుంగలో తొక్కింద్రు.కేసిఆర్ నియంతపాలనను గోంతెత్తి ప్రశ్నించిన ఉద్యమకారున్ని అణగా దొక్కారు.ఇదే అదునుగా భావించిన కార్పొరేట్ శక్తులు కేసిఆర్ కలిసి మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్ప గా మార్చిన్నారు.తెలంగాణ మరో వేనిజులా దేశం లా మారుతుందని పసిగట్టిన ఉద్యమకారులు తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పడం వల్లనే కాగ్రెస్ పార్టీ అధికారం లోకి కొచ్చింది.10 యేండ్లు కేసిఆర్ నియంత్రత్వ దుర్మార్గపు పాలన గురించి కాంగ్రెస్ పార్టీ కంటే ఉద్యమకారులే ప్రజల ముందుంచ్చినారు కాబట్టి కాంగ్రెస్ పాలకులారా ఉద్యమకారులని తక్కువ చేసి చూడకూడదు.తెలంగాణ రాష్ట్రం కోసం అనేక త్యాగలే కాకుండా ఆస్తులను అమ్ముకొని ఉద్యమానికి ఖర్చు పెట్టిన వాళు ున్నారు.ఇవన్నీ గమనినిస్తూ కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే తొలి మలి దశ ఉద్యమకారులకి అమరవీరుల తల్లిదండ్రులకు ప్రభుత్వం గుర్తింపు నిచ్చి 250 గజాల స్థలము 25 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టి తెలంగాణ సమాజాన్ని నమ్మించి గంపగుత్త గా ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి రెండు సవంత్సరాలు అయినా ఉద్యమకారుల ఊసు ఎత్తకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకి నీరేతినట్టుగా విహరిస్తుందని ఈ రాష్ట్ర నిర్మాతలైన ఉద్యమకార్లు అమరవీరుల తల్లి దండ్రులకు తెలంగాణ ఫలాలు అందించి వారి ఋణం తీర్చుకోవాలని బత్తుల సోమయ్య విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లోఖమ్మం జిల్లా ఉద్యమకారుల జేఏసీ నూతన జిల్లా కమిటీ ని ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షుడు గా అంబాల రామారావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనరల్ సెక్రెటరీ అంగడి బిక్షం జేఏసీ ఉపాధ్యక్షురాలు



ఉల్లంగి పద్మ ఉపాధ్యక్షుడు గా అఫ్జల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఫకృద్దీన్ కోశాధికారి బొల్లికొండ పాపయ్య కార్యదర్శి గా పాపయ్య రాజేష్ కార్యదర్శి పెదపాక విజయకుమార్ తునికి పాటి చారి బోయినపల్లి రామాంజనేయులు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా జంపాని ఆంజయ్య ఉల్లోజు వెంకన్న అశోక్ సింగ్ కుర్రి మాత్తయ్య కొత్త వెంకటరెడ్డి మందడి వెంకటేశ్వర్లు వీరబాబు కుక్క సత్యం కల్వకుంట్ల లత వీరిని బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవాలి

## జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ కాజా ఏజాసుద్దీన్

**కోదాడ అక్షిత ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుద్యోగులు యువకులు అర్హులైన వారు వినియోగించుకోని ఉపాధి పొందాలని జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ కాజా ఏజాసుద్దీన్ అన్నారు. నిన్న మీడియాతో అయన మాట్లాడుతూ వ్యవసాయ పశుపోషణ ఇతర స్వయం ఉపాధి రంగాలలో ప్రభుత్వం లక్ష నుంచి నాలుగు లక్షల వరకు సబ్సిడీలతో కూడిన రుణాలు అందిస్తుందని ఏప్రిల్ 4 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఆధార్ కార్డు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు బ్యాంకు పాస్ బుక్ పాన్ కార్డు పాస్ ఫోటో ఫోన్ నెంబర్ తప్పనిసరిగా కావాలన్నారు.ఇట్టి అవకాశాన్ని కోదాడ నియోజకవర్గంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# నడిగూడెంలో చలివేంద్రంను ప్రారంభించిన ఎంపీడీవో

**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

ఎండల తీవ్రత పెరుగుతున్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నడిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎంపీడీవో దాసరి సంజీవయ్య శుక్రవారం ప్రారంభించారు.వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీటిని అందించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని నడిగూడెం పంచాయతీ కార్యదర్శి ఉమారాణిని ఎంపీడీవో అభినందించారు. కార్యక్రమంలో ఎంపీఓ విజయకుమారి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట పొలాలకు నీళ్లు అందజేస్తాం

## -తొగుట సీఐ లతీఫ్

**దుబ్బాక అక్షిత ప్రతినిధి :**

రాయపోల్ మండలంలోని ముంగిసపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామ రైతుల మధ్య ఎల్లమ్మ చెరువు నీటి విషయంలో వివాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి గ్రామానికి వెళ్లి ఇరు గ్రామాల రైతులతో కలిసి మాట్లాడి, ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి లింగారెడ్డిపల్లి గ్రామ రైతులకు వ్యవసాయానికి నీళ్లు వచ్చేవిధంగా హామీ ఇచ్చారు. లింగారెడ్డి పల్లి గ్రామ రైతులు తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు






**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో స్థానిక అజీజ్ గల్లీ లోని జెఐహెచ్ ప్రధాన కార్యాలయం లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో ముఖ్య అతిదులుగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బి పురంధర్, మున్సిపల్ సహాయ కమీషనర్ ఎండి షఫీఉల్లా లు విశిష్ట అతిథులుగా ఎండి సాధిక్ అహ్మద్ ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్, ఎం డి ఇలియాస్ జె ఐ హెచ్ కార్యదర్శి (లీగల్) ఎంపిజే వ్యవస్థాపక సభ్యులు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవి కుమార్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ బి పురంధర్ మాట్లాడుతూ ఇటువంటి ఇఫ్తార్ విందులతో మత సామరస్యం వెల్లివిరుస్తుందని, అన్నారు. మున్సిపల్ సహాయ కమీషనర్ ఎండి షఫీఉల్లా మాట్లాడుతూ రంజాన్ మాసం అతి పవిత్రమైనదని ప్రతి ముస్లిమ్ విధిగా ఉపవాస దీక్షను పాటించాలని తెలిపారు. ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ఎం డి సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ నెల రోజులపాటు ముస్లిం సోదరులు నిర్వహించే ఉపవాస దీక్షలు సమాజ హితానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా ఎంపీజే అధ్యక్షులు షేక్. ఖాసిం మాట్లాడుతూ రంజాన్ అంటే పవిత్ర ఖురాన్ అవతరించిన మాసమని అందుకు కృతజ్ఞతగా ప్రపంచంలోని ముస్లింలందరూ కఠినమైన ఉపవాస దీక్షను పాటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములో జెఐహెచ్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ఐటా రీజనల్ సెక్రెటరీ ఎండి ముజీబ్ కాంగ్రెస్ నాయకులు రషీద్ ఎంపిజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ డి నాసర్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఎంఏ గఫార్ కోశాధికారి ఎండి హకీమ్ కార్యదర్శులు ఎండి రజబాలి ఎండి జమీల్ ఎస్ డి రఫీక్ మీడియా కన్వీనర్ టిఎస్ చక్రవర్తి ఎంపిజె సభ్యులు ఎండి గఫార్ ఎండి పాషా ఎస్ డి ఇస్మాయిల్ రహమాన్ అన్వర్ హుసేన్ మియా షర్ఫుద్దీన్ నాగుల్ మీరా వివి సుబ్బారావు సిద్ధంశెట్టి శ్రీకాంత్ గోపి ఎండి యాకుబ్ పాషా షేక్ సైదులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులలో పార్టీ పదవులలో మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలి



## -కాంగ్రెస్ పార్టీ ఖమ్మం టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ బైగ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నామినేటెడ్ పదవులలో పార్టీ పదవులలో ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ బైగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు వినతి పత్రం అందించారు. ఖమ్మంలో ఓటు బ్యాంకు గా ముస్లిం మైనార్టీలు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ముస్లిం మైనార్టీలు పార్టీ కోసమే పని చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన ముస్లిం మైనార్టీలకు నామినేటి పదవులల్లో ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఫరీద్ ఖాద్రి సయ్యద్ మహమూద్ సయ్యద్ జహీర్ సయ్యద్ గౌస్ సయ్యద్ ముజాహిద్ అబ్దుల్ ఆహాద్ మహమ్మద్ ఖాదిరుల్ల షేక్ యాకుబ్ పాషా షేక్ గౌస్ షేక్ రాజీవ్ అందరు పాల్గొన్నారు.

# పది పరీక్ష కేంద్రం తనిఖీ

**మిర్యాలగూడ మార్చి 21 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని ఆయా తరగతి గదులను తిరిగి పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్స శిబిరంలో ఓఆర్ఎస్ పాకెట్లు ఉన్నాయా సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. మెరుగైన సేవాలందించాలని ఆయన కోరారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.హరిబాబు, మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్, ప్రధానో పాధ్యాయులు ధర్మానాయక్ లున్నారు.



# కోదాడలో ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలో గ్రామ దేవత నాభి శిల బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం శుక్రవారం కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు బారులు తీరారు. వేద పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలని కనుల పండువగ జరిపారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బిందెలతో జలాభిషేకాలు జరిపి బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు,శ్రీదేవి దంపతులు పీటలపై కూర్చొని బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి జలాభిషేకాలు జరిపి అమ్మవారికి తొలి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో బొడ్రాయి వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ సభ్యులు, ముత్యాలమ్మ కమిటీ, రైతు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.........



# ఇన్వెస్టర్ల మదిలో "రాజా" పదిలం





## కోటి ఆశలతో... కొత్త ఏడాదిలోకి 'రాజా ఇన్ ఫ్రా' 14 వసంతాలు పూర్తి కోలాహలంగా సంబరాలు





**తార్నాక, అక్షిత ప్రతినిధి :**

రాజా ఇన్ ఫ్రా పద్నాలుగేళ్లు నిండాయి. 14 వసంతాలను పురస్కరించుకొని జరిగిన సంబరాలు అంబరాన్నంటాయి. ఇన్వెస్టర్లు పెట్టిన పెట్టుబడులకు పూర్తి భరోసా కల్పించింది. రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజును పలువురు అభినందించారు. ఇన్వెస్టర్ల మదిలో "రాజా " పదిలంగా ఉంది. 'రాజా ఇన్ ఫ్రా' 14 వసంతాలు పూర్తి చేసుకొని కోటి ఆశలతో... కొత్త ఏడాదిలోకి అడుగిడింది. రాజా ఇన్ఫ్రా వార్షికోత్సవ వేడుకలు వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. 14వ వసంతంలోకి అడుగుడిన సందర్భాన్ని పురస్కరించుకుని కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఉదయం నుంచే ప్రతి ఒక్కరూ ఫౌండర్ ఎస్ఎస్ రాజుని సన్మానిస్తూ స్వీట్లు పంచుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం నుంచి రాజా ఇన్ఫ్రా ఆఫీస్ కోలాహలంగా సందడి వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరూ విష్ చేస్తూ కంపెనీ పట్ల తమకున్న ప్రేమను... అభిమానాన్ని చాటుకున్నారు. గత 14 ఏళ్లుగా ఒక కంపెనీనీ రన్ చేస్తూ కస్టమర్ల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎస్ఎస్ రాజును పొగడ్తలతో ముంచెత్తారు. ఇన్వెస్టర్లు మాట్లాడుతూ ఇప్పటివరకు నిజాయితీగా మాకు రిటర్న్లు ఇస్తూ మా ఇన్వెస్ట్మెంట్లకు భరోసా ఇస్తూ మాకు ఎస్ఎస్ రాజు ఒక ధైర్యాన్ని ఇచ్చారన్నారు. ప్రతి ఒక్కరి గుండెల్లో వారు చిరస్థాయిగా నిలుస్తూ కస్టమర్లు, ఇన్వెస్టర్లు, మార్కెటింగ్ మిత్రులకు ఆఫీస్ స్టాఫ్ కు ఒక రోల్ మోడల్ గా నిలిచారన్నారు. మరిన్ని కొత్త కొత్త ప్రాజెక్టలతో ముందుకు రానున్నట్లు చెప్పారు. రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజును అక్షిత గ్రూప్ ఆఫ్ న్యూస్ పేపర్స్ చైర్మన్ దాస్ మాతంగి, ది రూపి కంపెనీ ఫౌండర్ గణేష్ అట్లూరి, మోనోసేజ్ సీఈవో రామకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త వినయ్ కుమార్ కానుకుర్తిలు శాలువాలు, పూల బోకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజా ఇన్ఫ్రా డైరెక్టర్ రజిని, గిరిధర్, స్నేహ, నీరజ, సైబర్ సెక్యూరిటీ అశోక్ దాదాపుగా 150 మంది కస్టమర్లు, ఇన్వెస్టర్లు, హయ్యర్ అఫీషియల్స్ మార్కెటింగ్ అసోసియేట్లు పాల్గొన్నారు.



